VISALAANDHRA VIJAYAWADA—Phone No. 370

విశాలాంధ్ర

రిజిస్టర్డు నెం. 6097. 4 పేజీలు : ఒక అణా

సంపుటి 2 ★ విజయవాడ : బుధవారం; జనవరి 20; 1954 ★ సంచిక 304

వారం రోజుల సమ్మెకు బ్రిటిష్ విద్యుత్ కార్మికుల నిర్ణయం

లండన్, జనవరి 19

బ్రిటిష్ విద్యుత్ కార్మికులు నేడు ఒక్కరోజు దేశవ్యాపిత సమ్మె చేశారు. తమ జీతాలు పెంచాలని కోర్కెలు అధికారులు ఇస్తామని అంగీకరించకపోతే, వచ్చేవారం, ఒక వారంరోజుల దేశవ్యాపిత సమ్మె ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తారు. కార్మికసంఘ నాయకుల ఈ నిర్ణయాన్ని నేడు బహిరంగ సభలలో వెల్లడిచేశారు. కార్మికులంతా దానిని బలపరిచారు.

యస్. ఏ. పి. దళాలను పెంచాలని ఆంధ్రరాష్ట్ర ఉత్తరువులు

విశాఖపట్నం, జనవరి 19

ఆంధ్రలో యస్. ఏ. పి. సాయుధ పోలీసు బలాన్ని ఇప్పుడున్న 13 కంపెనీల నుండి 17 కంపెనీలకు పెంచవలసిందిగా ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వం ఉత్తరువులు జారీచేసింది. రిక్రూటుమెంటు అతి చురుకుగా సాగుతూంది.

సింహళ భారతీయ సమస్యపై ఉభయ ప్రధానుల ఒప్పందం

ఒడంబడిక పత్రంపై నెహ్రూ, కోటెలవాలాల సంతకాలు

అక్రమవలసలను నిరోధించేందుకు ఉభయ ప్రభుత్వాల అంగీకారం

న్యూఢిల్లీ, జనవరి 18

సింహళంలోని తొమ్మిది లక్షల భారతీయ పౌరహక్కులకు సంబంధించిన విషమ సమస్యపై సింహళ భారత ప్రభుత్వాలకు నేడు ఒడంబడిక కుదిరింది. భారత – సింహళ ప్రధానులిద్దరూ నేడా ఒడంబడికపై సంతకాలు చేశారు. ఈ సమస్య వలు సంవత్సరాలుగా అపరిష్కృతంగా వుంది.

ఈ ఒడంబడిక ఆయా ప్రభుత్వాల తిరిగి ధృవీకరించవలసి యుంటుంది. గత మూడు దినాలుగా సింహళ-భారత ప్రభుత్వ ప్రతినిధుల సమావేశ అనంతరం ఈ ఒడంబడిక కుదిరింది.

ఈ ఒడంబడిక గురించి భారత-పాకిస్తాన్ పౌర చట్టంక్రింద రిజిస్టర్ చేయించుకోవలసిందుకు పెట్టుకున్న దరఖాస్తులను సింహళ ప్రభుత్వం త్వరగా విచారించి పరిష్కరించుతుంది. ఇప్పటి వరకు 20 వేల మంది మాత్రమే రిజిస్టర్ అయ్యారు. మిగతా దరఖాస్తు లన్నిటిని సింహళ ప్రభుత్వం రాబోయే రోజుల్లో విచారించి పరిష్కరించుతుంది.

రిజిస్టర్ అయిన వారు ఈ చట్ట ప్రకారం వేరే ఒక జాబితాలో పరిమితమైన పౌరులు వుంటారు. అయితే 250 మంది కంటె తక్కువ ఉన్న నియోజక వర్గాలలో వీరిని సింహళ జాతీయ రిజిస్టర్ లోనే కల్పిస్తారు. ప్రత్యేక జాబితాలో రిజిస్టరయిన వారికి కూడా సమానమైన పౌరహక్కులే వుంటాయి. భారతీయ లెక్కలవగా ఉన్నచోటన వారిని ప్రత్యేకంగా వేరే జాబితాలో రిజిస్టర్ చేయడంలో ఉద్దేశ్యం, స్థానిక సింహళ ప్రజలను వీరు మించిపోకుండా ఉండటానికే. దీనిఅర్థం భారతీయులకు ప్రత్యేక నియోజకవర్గం ఉంటుంది. అయితే ఇది కేవలం డ్లపాటు మాత్రమే. సింహళ ప్రతినిధులకళ (శాసనసభ)కు భారతీయ నియోజకవర్గాలనుండి ఎన్ను కోవలసిన సభ్యుల సంఖ్యను గురించి భారత ప్రధానితో సంప్రతించిన పిదప, సింహళ ప్రభుత్వం నిర్ణయించుతుంది.

సింహళ పౌరులుగా రిజిస్టర్ చేసికొనటానికి ఇష్టపడనివాళ్ళు భారతీయ పౌరులుగా రిజిస్టర్ చేయించుకోవచ్చు. దీనికి ప్రత్యేకంగా సింహళ ప్రభుత్వం ప్రోత్సాహం మిస్తుంది కూడా.

అక్రమ వలసను నిరోధించే చర్యలను గురించికూడా సింహళ – భారత ఒడంబడిక చేర్కొంది. అక్రమ వలసను పూర్తిగా నిరోధించాలని ఉభయ ప్రభుత్వాలు అంగీకరించాయి. ఇటీవల అక్రమ వలస చాలవరకు తగ్గింది. అక్రమంగా వలస వచ్చినవారిని తిరిగి పంపించివేస్తున్నారు. వెలసి వందమందికన్నా ఎక్కువలేదు ఈ సంఖ్య.

సింహళ ప్రధాని నర్ జాన్ కోటెలవాలా, భారత ప్రధాని నెహ్రూలు నేటి సాయంత్రం 2 గంటల 45 నిమిషాలకు పై ఒడంబడికపై సంతకాలు చేశారు.

వెనుకబడిన జాతుల విద్యార్థుల కోసం నడుపబడుతున్న హాస్టల్స్‌కు ఆంధ్ర ప్రభుత్వం అనంగా 15000 రూపాయలను కేటాయించింది.

కొరియా నిస్సైనిక ప్రాంతంలో అమెరికా సైనిక సేకరణ

హాంకాంగు, జనవరి 19

ఉత్తర కొరియా, చైనా యుద్ధ ఖైదీలలో, మార్పిడికి సమ్మతంగా ఉన్నవారు, ఆభరు నిమిషంలోనైనా, తప్పించుకుని పోకుండా అడ్డగించేందుకు, అమెరికా సైనికాధికారులు, నిస్సైనిక తటస్థ ప్రాంతంలో తమ సాయుధ సైనికుల సంఖ్యను బాగా పెంచుకున్నారని నమ్మదగిన వార్తాసంస్థ నేడు వెల్లడిచేసింది.

ఇంకా ఇలా తెలిపింది:

"చైనా ఖైదీలను బలవంతంగా ఫార్మోజాకు తరలించే సందర్భంలో తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి సియోల్ నుండి తమకు అందిన ఉత్తరువులను, ఒక శిబిరంలోని చార్జ్ కైపేక్ ఏజంట్లు మరొక శిబిరంలోని వారికి తెలియజేస్తుండగా, ఉత్తరాది సివిల్ పోలీసులు విన్నారు.

"ఈ శిబిరాల్లో ఇలా జరుగుతూండగా మరొక శిబిరంలోని ఏజంట్లు, రాత్రిపూట ఉమ్మడి వలాయనానికి రిహార్సల్ జరిపారు."

ఒరిస్సా గవర్నర్‌గా కుమారస్వామి రాజా నియామకం

అధికార ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 18

ఒరిస్సా గవర్నర్‌గా సుప్రీంకోర్టు జస్టిస్ ఆలీ స్థానానికి శ్రీ పూనాటి కుమారస్వామి రాజాను రాష్ట్రపతి నియమించినట్లు నేడు అధికారికంగా ప్రకటించబడింది.

ఫజల్ ఆలీ రాష్ట్ర పునర్నిర్మాణ విచారణకమిషన్ అధ్యక్షుడుగా భారత ప్రభుత్వంచే నియమించబడిన విషయం పాఠకులకు విదితమే.

మరో యుద్ధం ఆపాలంటే ఆసియా కూటమి అవసరం

యుద్ధం వల్ల ఆసియా దుస్థితి మరింత హెచ్చుతుందని సింహళ ప్రధాని హెచ్చరిక

న్యూఢిల్లీ, జనవరి 18

ప్రపంచ యుద్ధాన్ని తప్పించాలంటే ఆసియా కూటమి ఏర్పడాలని సింహళ ప్రధాని నేడు సూచించాడు.

ప్రపంచ వ్యవహారాల భారతసమితి ఏర్పరచిన సభలో పార్లమెంటు భవనంలోని సెంట్రల్ హాల్‌లో ప్రసంగించుతూ నర్ జాన్ కోటెలవాలా ఇంకా ఇలా అన్నాడు.

"ప్రపంచం రెండు శిబిరాలుగా చీలిపోయినందున మూడవ ప్రపంచ యుద్ధాన్ని తప్పించాలంటే ఆసియా ఒక కూటమిగా ఏర్పడాలి.

"ఆసియా పునరభివృద్ధికానికి ఆసియాలో శాంతి ఏర్పడటం అవసరమని నా నమ్మకం. ఈ విషయంలో ఆసియా ప్రజాతంత్ర దేశాలు పూర్తిగా నమ్మబలచకున్నాయి. ఆసియా దేశాలు పరస్పరం సహకరించుకుంటే ఆసియా సమస్యలు పరిష్కారం అవుతాయి. చిత్తశుద్ధితో మనం ఈ పని ప్రారంభించితే మనమే ఈ సమస్యలను పరిష్కరించుకోగలం. మనం ఇతరుల కోసం చేయవలసిన పనిలేదు. ఇతరులు మన సహాయానికి రావలసిన అవసరమూ లేదు. ధారాదత్తశాసనాలవల్ల, విదేశీయుల్ల నౌకల సందర్శనవల్ల సాయుధ బలగాలను మోహరించడం వల్ల ఆసియా భవిష్యత్తు రూపొందలేదు. ఒకరినొకరు అనుమానించడం, యుద్ధం చేయడం ద్వారా ఏర్పడే ఆర్థిక విభాగం పూర్తిగా శత్రువు. యుద్ధాలు ప్రపంచమనుష్యులను పరిష్కరించలేవు. ఎన్నడూ పరిష్కరించలేదుకూడా. ప్రస్తుతం ఆసియా ఆర్థిక పరిస్థితిబట్టి పెద్ద పెద్ద సైన్యాలను నిర్మించడంగాని, సైనిక వ్యయం హెచ్చుగా చేయడంగాని లాభం లేదు. అది ఆసియాను ఆర్థికంగా శృంగదీస్తుంది. ఆర్థిక అభివృద్ధిని అరికట్టుట ద్వారానూ, దుర్భర దారిద్ర్యాన్ని పెంపొందించుట ద్వారానూ మాత్రమే ఈ సైనిక వ్యయం జరపవలసి వస్తుంది.

"అందుచేత ఆసియా జాతులు ఏమైనా అనుకూలంగా వాటిని సరవరం పూర్తిగా నిమ్మక్షగా స్నేహ వాతావరణంలో స్వేచ్ఛగా చర్చించుకోడం అవసరం."

అగ్నేయ ఆసియా ప్రధానుల సభ

అగ్నేయ ఆసియా ప్రధానుల సభను జరపాలని కొలంబోలో సూచన గురించి ప్రస్తావించుతూ, భారత, పాకిస్తాన్, బర్మా, ఇండోనేషియా ప్రధానులు చేతులతో అగ్నేయ ఆసియా భవిష్యత్తు భద్రంగా వుంటుందని సింహళ ప్రధాని పాకిడాడు. ఆసియా దేశాలు పరస్పర సహకారం మీదనే ఆసియా భవిష్యత్తు ఆధారపడి వుందని అనేకమంది భావించుకున్నారన్నాడు.

అగ్నేయ ఆసియా ప్రధానుల సభ జరపడం కుదరడానికి తానూ తమ ప్రభుత్వం తీవ్రంగా కృషిచేస్తాయని కోటెలవాలా తెలియజేశాడు. సింహళ ప్రధాని ఇంకా ఇలా అన్నాడు:

"భారతదేశం, పాకిస్తాన్, బర్మా, ఇండోనేషియా, సింహళాలు స్వతంత్రం పొందడం, చైనాలో 'అల్లకల్లోలం,' విఎత్‌నామ్ కొరియాల పరిస్థితులు, మలయాలో ధైర్యస్థైర్యాలతో పోరాడుతూ ప్రపంచ వ్యవహారాలలో ఆసియా రాజకీయాలు ముఖ్యస్థానాన్ని ఆక్రమించాయి.

ఆసియా ప్రజల దుస్సహ జీవన స్థితి

"గతంలో వలస దోపిడీ వలన ఆసియా సమాజ నంతర ఇతర జీవాలు అనుభవించుతూ వచ్చాయి. ప్రపంచంలోకల్లా ధనిక ఖండమైన ఆసియాలో ప్రజానీకం అత్యంత దారిద్ర్యంతో బాధపడుతూంది. దీనికి అనేక విషయాలు దోహదం చూపాయి. కానీ అసమాన ఆచరణసాధ్యంకాని పూర్తిగా దీనిని తొలగించలేవు. అన్నిటికన్నా త్వరగా నయంగా వాలసే వ్యాధిగ్రస్తుని కోరిక, నివారణ మార్గాలంటే ఎక్కువ ప్రయోజకరం. అందుచేత తన అభివృద్ధికి ఆసియా యే స్వయంగా కృషిచేయాలి.

"ఆసియాలోని ప్రజా జీవన స్థాయిని ఇప్పటికన్నా ఎన్నో రెట్లు పెంచవచ్చు. కాని అందుకు ఆసియాలో ఇరుగు పొరుగు దేశాలమధ్య అనుమానాలూ భయాలూ వుండరాదు. మన దేశాలన్నిటిని ఒక సమస్యను ఎదుర్కొంటున్నాయి. ఈ సమస్య పరిష్కరించడం అలస్యం చేస్తే కమ్యూనిజం తలయెత్తుతుంది. ఆసియాలో అశాంతి తలయెత్తకుండా ఉంటే ఆర్థికాభివృద్ధికి ఆసియా దేశాలు కృషి చేయాలి.

"యుద్ధానికి పూర్వం ఆసియా, ఆహారవిషయంలో అడవుల నిల్వలు కల్గి యుండేది ఇపుడు ఆహార కొరత ఏర్పడింది. విదేశీ వర్తకపరిస్థితికూడా బాగా లేదు. ఆదిమవాసులు తలుపుకొంటేదుస్సహమవుతోంది ఇందుకు కారణం యుద్ధఫలితాలు, ఆసియా ముఖ్య వస్తువుల ఎగుమతి, కృత్రిమ రబ్బరులాంటి పోటీ, సహజసంపదలతో పేరుగన్న కొన్ని ఆసియా దేశాలలో కమ్యూనిస్టులు యుద్ధం మొదలయినది"

అగ్నేయ ఆసియా దేశాలు తమ జాతీయ ప్రత్యేకత్వభావాలను పోగొట్టుకొనకుండానే సహకారానికి ప్రయత్నించ వచ్చునని సింహళ ప్రధాని అన్నాడు.

కమ్యూనిస్టులతో ప్ర.సో. పార్టీ ఎన్నికల ఒడంబడిక

తిరువాన్‌కూర్ - కొచ్చిన్ ప్ర. సో. పార్టీ కన్వెన్షన్ ధృవీకరణ

తిరువేంద్రం, జనవరి 19

తిరువాన్‌కూర్ – కొచ్చిన్ ప్రజా సోషలిస్టుపార్టీ ఎన్నికల కన్వెన్షన్ వామపక్ష విశ్వసంఘటనతో తమ పార్టీ సాయత్వం చేసుకొన్న ఎన్నికల పిడంబడికను నేడు ధృవపరిచింది.

పార్టీ కన్వెన్షన్ క్విలన్‌కు 28 మైళ్ళ దూరంలో వున్న కయామ్ కుళంలో ప్రత్యేకంగా నిర్మించబడిన యూసఫ్ మెహరాలీ నగర్‌లో జరిగింది.

కన్వెన్షన్‌కు పార్టీ సాయత్తమైన పట్టం తానుపిళ్ళై అధ్యక్షత వహించారు.

సోషలిస్టులు కమ్యూనిస్టులతో విశ్వసంఘటనను రావడం, దాని పార్టీ కన్వెన్షన్ ధృవపరచడం ఇదే మొదటిసారి.

కన్వెన్షనుకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి ప్రతినిధులు హాజరయ్యారు.

భవిష్యత్తులో పార్టీ కార్యక్రమాన్ని గురించి చర్చించి నిర్ణయం తీసుకోవడానికి ఎన్నికల అనంతరం మరొక కన్వెన్షనును జరపాలని తీర్మానించారు. మరొక తీర్మానంలో పార్టీ అభ్యర్థులను ఎన్నికల్లో గెలిపించడానికి పార్టీ సభ్యులు, సానుభూతి పరులు తీవ్రంగా కృషి సలుపాలని కోరారు.

కొరియా ఖైదీల పట్ల స్వాతంత్ర్య నిర్ణయాధికారం

ఏ ఒక్క పక్షానికీ లేదని తిమ్మయ్య వివరణ

అమెరికా తలపెట్టే చర్య అక్రమమని స్పష్టీకరణ

శాంతినగర్, జనవరి 18

భారత కాపుదలసేన ఆయా పక్షాలకు తమ తమ ఖైదీలను వప్పగించిన తరువాత, ఆ ఖైదీలను స్వతంత్రపౌరులుగా ఏ పక్షం ప్రకటించినా, అది కొరియా యుద్ధవిరమణ ఒడంబడికను భగ్నం చేయడమే అవుతుందని స్పష్టంచేస్తూ, ఖైదీ మార్పిడి కమిషన్ అధ్యక్షుడు జనరల్ తిమ్మయ్య, కొరియాలో అమెరికా సర్వసేనాని జనరల్ హాల్‌కు జాబు రాశాడు.

భారత కాపుదలసేన తమకు వప్పగించే 22 వేల మంది ఉత్తర కొరియా, చైనా ఖైదీలను, జనవరి 22 వ తేదీ అర్ధరాత్రి తరువాత స్వతంత్ర పౌరులుగా ప్రకటించి, విడిచి పెడతామని జనరల్ హాల్ కనివారంనాడు తిమ్మయ్యకు జాబు రాశాడు. అలా చేయడం అక్రమమని విమర్శిస్తూ తిమ్మయ్య నేడు జాబు రాశాడు. (దీనిని నిన్నటి సంచికలో కొద్దిగా ప్రచురించాము –సం.)

జనరల్ తిమ్మయ్య ఇంకా యిలా రాశాడు:

"నేను లోగడ రాసిన దానిని సరిగా అర్థం చేసుకోలేదు కాబట్టి, ఇప్పుడు వివరణ తిరిగి రాయవలసి వచ్చింది.

"ఖైదీలను స్వతంత్రపౌరులుగా ప్రకటించినాని, మరే రూపంగా గాని వారిని విడిచి పెట్టడం అనేది, వారికి వచ్చుచెప్పే కార్యక్రమం పూర్తిగా కొనసాగిన అనంతరమూ, కొరియా రాజకీయ సమాధానం నిర్ణయానుసారమూ మాత్రమే జరగాలి. అలాగాని పక్షంలో, ఉత్తరాదివారూ, ఐ. రా. సు. పక్షమూ ఏకగ్రీవంగా నిర్ణయించే మరే పద్ధతి ప్రకారమో వ్యవహరించాలి.

"అంతేగాని, ఖైదీల విషయంలో ఎవరి ఇష్టానుసారం వారు వ్యవహరించితే అది, యుద్ధవిరమణ నిబంధనలకు విరుద్ధమనేజే ఖైదీ కమిషన్ దృఢాభిప్రాయమని నేను ఇదివరకే మీకు తెలియజేశాను.

"ప్రస్తుత పరిస్థితులలో యుద్ధఖైదీలను విడిచి పెట్టడానికానీ, జనవరి 22 తరువాత వారిని తన కాపుదలలో ఉంచుకోడానికానీ తనకు అధికారం లేదని ఖైదీకమిషన్ నిర్ణయించుకున్నదని మొన్న 14 వ తేదీన నేను రాసిన జాబులో తెలియజేశాను. కమిషన్ అధ్యక్షుడుగా, సర్వసాధికారిగా, తమ స్వాతంత్ర్యాన్ని విడిచిపెట్టకుండా కొరియా నుండి ఆసియా దేశాలు రక్షించుకోవాలనీ, అది కమ్యూనిస్టు కార్యకలాపాల ద్వారానాని మరో విధంగానాని వచ్చినా నిరోధించాలని కోటెలవాలా అన్నాడు. ఆసియాలో కమ్యూనిజం అంతర్జాతీయ ఉద్యమానికి కట్టుబడి వుంటుందని, మన దేశాల మత సాంస్కృతిక, సాంఘిక సంప్రదాయాలకు విరుద్ధమనీ కోటెలవాలా అన్నాడు కమ్యూనిజాన్ని ఆయా దేశాలు వ్యక్తిగతంగా ఎదుర్కొనేకంటే సమష్టిగా ఎదుర్కోడం అవసరమన్నాడు

ఇదివరలో ఐ. రా. సు. లో సంఘటితమై ఆసియా దేశాలు విశ్వాసంగా వ్యవహరించి ఇండోనేషియా స్వతంత్ర సమాదకలాంటి విషయంలో జయం చాటాయనీ, ఇపుడుకూడా ఘటితపడితే మరింత లాభముండుందనీ సింహళ ప్రధాని అన్నాడు.

తన్మధ్య భారత – సింహళ సమస్యలను స్నేహపూర్వకంగా పరిష్కరించుకోవలసిన అవసరాలను అంగీకరించుతూ కొత్తగా సింహళ ప్రజలుగా మారాలనుకోవడం చేయలేదని అన్నాడు. ఆసియా పునరభివృద్ధికానికి ఆసియాలో శాంతి అవసరమున్నాడం

తిమ్మయ్య నిర్ణయానికి ఉత్తరాది నిరాకరణ

కొరియా ఖైదీలను ఎవరివారిని వారికి వప్పగించ తగదని జవాబు

లండన్, జనవరి 19

రేపు 20 వ తేదీనుండి ఎవరి ఖైదీలను వారికి తిరిగి ఇచ్చివేయడానికి కొరియాయుద్ధ ఖైదీ కమిషన్ అధ్యక్షుడు జనరల్ తిమ్మయ్య చేసిన నిర్ణయాన్ని ఉత్తరాదివారు పూర్తిగా వ్యతిరేకించారని పెకింగ్ రేడియో నేడు తెలిపింది. ఉత్తర కొరియా, చైనా సేనాధిపతులు తమ జవాబును తిమ్మయ్యకు అందజేశారు.

జనరల్ తిమ్మయ్యను, తన నిర్ణయం గురించి పునరాలోచించ వలసిందని వారు కోరారు.

ఈలోగా, సియోల్‌లో, ఖైదీలను స్వీకరించేందుకు అమెరికన్లు అన్నిసన్నాహాలూ పూర్తిచేశారు. తిమ్మయ్య నిర్ణయంప్రకారం ఎవరి ఖైదీలను వారికి వప్పగించడం, రేపు ఉదయంనుండి ప్రారంభంకావాలి.

జనరల్ తిమ్మయ్య తగదు, కూడదని ఎంత ఖచ్చితంగా చెబుతున్నా, జనవరి 22 నుండి ఖైదీలను స్వతంత్ర పౌరులుగాప్రకటించి, విడిచిపెట్టడానికే అమెరికన్లు పూర్తిగా నిశ్చయించుకున్నారు. ఆ దృష్టిలోనే అన్ని సన్నాహాలూ చేస్తున్నారు.

ఖైదీల వప్పగింతకు కమ్యూనిస్టులు అడ్డు తగలబచ్చునన్న నెపంతో నిస్సైనిక ప్రాంతం సరిహద్దు మీద అమెరికన్లూ, సింగ్మన్‌రీ, తమ సేనలను కేంద్రీకరించారు.

కొరియా సమస్యపై బ్రిటిష్ ప్రభుత్వ ధోరణి

అమెరికాకు వంత పాడుతున్నదని నవచైనా వార్తాసంస్థ విమర్శ

లండన్, జనవరి 18

జనవరి 22 వ తేదీ తరువాత మిగిలి ఉన్న కొరియా యుద్ధఖైదీలను విడిచి పెట్టేయడమనేదే అసలు కొరియాలోని అమెరికా స్వార్థపరులు చేసిన ప్రకటనతో బ్రిటిష్ ప్రభుత్వం పూర్తిగా ఏకీభవిస్తున్నదని బ్రిటిష్ విడేశాంగశాఖ ప్రతినిధి తెలిపాడు.

బ్రిటిష్ ప్రభుత్వపు ఈ వైఖరిని 'నవ చైనా వార్తా సంస్థ' తీవ్రంగా ఖండించింది.

"మిగిలిఉన్న ఖైదీలను నిర్బంధంగా అటిపెట్టుకోడానికి అమెరికా సాగిస్తున్న బుజ్జగింపు మనిపూని మారేడు పండు చేసేందుకు బ్రిటిష్ ప్రభుత్వం పన్నాగాలు కృషిచేస్తూంది. ఈ వైఖరి కొరియా యుద్ధవిరమణ ఒడంబడికకు పూర్తిగా విరుద్ధం" అని ఆవార్తా సంస్థ తెలిపింది.

X X X

నవంబరు మాసం నుండి హాంకాంగులోని బ్రిటిష్ అధికారులు చైనాలోనుండి వెంటనే పత్రికలపై సెన్సారింగు తీసుకోవాలని, కొరియా యుద్ధ ఖైదీల విషయంలో బ్రిటన్, అమెరికాల వైఖరిని విమర్శించే వ్యాసాలను తొక్కిపట్టి జాగ్రత్తపడ్డారనీకూడా తెలిపింది.

ఇండోచైనా యుద్ధ విరమణ అవశ్యకత

మాస్కో రేడియో సందేశం

లండన్, జనవరి 18

"ఇండోచైనాలో ప్రస్తుత రక్తపాతం వెంటనే అంతం కావాలన్న సందేశాన్ని మాస్కో రేడియో ఈరోజు మరొకసారి ప్రచారించింది.

"ఈ యుద్ధ అంతం కావాలని సోవియట్, చైనా ప్రభుత్వాలు నిండుదనంతో కోరుతూనే ఉన్నాయి" అని మాస్కో రేడియో తెలిపింది.

జావాద్వీపంలో అగ్నిపర్వతం పేలుడు

25 మంది దుర్మరణం

హేగ్, జనవరి 18

మధ్య జావా (ఇండోనేషియా)లో మౌంటు అనే అగ్నిపర్వతం పగిలి 25 మంది చనిపోయారు. 66 మంది గాయపడ్డారు. రెండువేలకు పైగా నిరాశ్రయులయారు.

ఆంధ్ర ప్లీడర్ల సంఘం

బందరులో గవర్నర్ త్రివేదీచే ప్రారంభోత్సవం

బందరు, జనవరి 18

ఆంధ్ర రాష్ట్ర ప్లీడర్ల సంఘానికి నేడు ఆంధ్ర గవర్నర్ శ్రీ చందూలాల్ త్రివేదీ ప్రారంభోత్సవం జరిపారు. గవర్నర్‌తోపాటు ఇక్కడకు విచ్చేసిన ఆంధ్ర ఆర్థిక, న్యాయశాఖా మంత్రి శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు సంఘ ప్రారంభోత్సవ సందర్భంలో జరిగిన సభలో ప్రసంగిస్తూ ప్రభుత్వ ప్లీడర్ల కోర్కెలపట్ల తన సానుభూతిని వెల్లడించారు. వారి డిమాండ్లన్నీ సానుభూతితో ప్రభుత్వం పరిశీలించగలదని హామీనిచ్చారు.

సభకు న్యాయమూర్తి శ్రీ పత్తిపాటి సత్యనారాయణరావుగారు అధ్యక్షత వహించారు.

ఆంధ్ర గవర్నర్ శ్రీ త్రివేదీ నేటి ఉదయం ఇచటికి వచ్చారు. రిజర్వు పోలీసులు యిచ్చిన గౌరవ వందనం స్వీకరించిన తరువాత జరిగిన పౌర సన్మానసభలో మాట్లాడుతూ మచిలీపట్నం పరిపాలన ప్రభుత్వ పరిపాలనలో ఒక ముఖ్యభాగమేనని శ్రీ త్రివేదీ అన్నారు.

గవర్నర్‌గారు ఆంధ్ర పోలిటికల్ కంపెనీ, హిందూ కాలేజీకూడా సందర్శించారు.

విశాలాంధ్రలో 40 కేంద్రాలలో

విజయవంతమైన

3వ వారం

నేడే చూడండి
సినారి చిత్రం...
అంతా మనవాళ్ళే!

1954 జనవరి 20 బుధవారం
మీనమ పంచమి
పుష్య బహుళ
పాడ్యమి ఉ. 7-53
అశ్లేష తె. 6-17

విశాలాంధ్ర

20-1-54 బుధవారం

ప్లానింగ్ కమిషన్ సమీక్ష

పంచవర్ష ప్రణాళిక గత మూడేండ్లలో విజయవంతంగా అమలు జరిగినట్లు ప్లానింగ్ కమిషన్ తన సమీక్షలో చెప్పుకొంది. పారిశ్రామిక, వ్యవసాయరంగాలలో ఉత్పత్తి పెరిగిందనీ, ధరలు అదుపులో పెట్టబడ్డాయనీ, ప్రజల జీవన ప్రమాణం పెరిగిందనీ, ఈ కారణాల వల్ల మన ఆర్థిక వ్యవస్థ గట్టి పునాదులమీద నిలబడియుందనీ – ప్లానింగ్ కమిషన్ వాదించ పూనుకొంది.

లోగడ పార్లమెంటులోను, పారిశ్రామిక సలహాసంఘసమావేశాల్లోను ప్లానింగ్ మంత్రి గుల్జారీలాల్ నందా, పంచవర్ష ప్రణాళిక సంతృప్తికరమైన ఫలితాలనీయడం లేదని, లోపాలు సవరించడానికి ప్రయత్నిస్తామని, నిరుద్యోగ సమస్య తీవ్రరూపం దాల్చిందని బాహాటంగా అంగీకరించిన తర్వాత, ప్లానింగ్ కమిషన్ పై విధంగా ఆశాజనకమైన సమీక్ష చేయడం ప్రజల్ని మోసం చేయడానికి కాకపోతే మరెందుకు?

1953 అక్టోబరు 12 వ తేదీని శ్రీ నందా యిలా చెప్పారు:

"ఒకవైపు మనదేశం తినగిన్న ప్రజోపయోగకరమైన వస్తువుల తయారు చేయడం లేదని ఫిర్యాదు వస్తోంది. కాని మరోవైపు ఉత్పత్తి పెంచేటికి అకస్మాత్తుగా సరుకు నిలువల కాకుండా నివ్వ వుండిపోతూంది."

ఈ ఫిర్యాదు యించుమించు పారిశ్రామిక వేత్తలందరి నుంచీ వస్తోంది.

బట్టల పరిశ్రమను గురించి లాలా శ్రీరామ్ ఇలా చెప్పారు:

"అక్టోబరు మాసంలో సరకు యొక్క కదలిక హెచ్చలేదు; పైగా అస్థిరతటి స్థాయిలోకి ఉడిపోయింది. ఎక్కువ మిల్లులలో సరకు నిల్వ వుండిపోయింది. 1953 జిలాలలోగా అది విక్రయం కాకపోతే, మెంత్తా పరిశ్రమ అంతా దెబ్బతింటుందని నా అభిప్రాయం."

నేడు మనపారిశ్రమలు, విదేశవ్యాపారం బ్రిటన్‌తో ముడివడి ఉండడంవల్ల దేశ ఆర్థిక వ్యవస్థ తీవ్రమైన సంక్షోభానికి గురి అవుతోంది; నిరుద్యోగం పెరుగుతోంది; ప్రజల కొనుగోలుశక్తి పడిపోతూంది. ఈ వాస్తవాన్ని పెట్టుబడిదారీ ఆర్థిక వేత్తలే అంగీకరిస్తూన్నప్పుడు ప్లానింగ్ కమిషన్ "అంతా సక్రమంగా ఉన్న"దని చెప్పడం ప్రజల్ని వంచించడం కాదా? ఉత్పత్తిలో పెరుగుదల ప్రజల కేవిధంగానూ మేలు చేకూర్చడంలేదని, పైగా దారిద్ర్యం – నిరుద్యోగం పెరుగుతున్నాయని కండ్లకు కట్టినట్లు కనిపిస్తూంటే, ఈ వాస్తవాన్ని మరుగు పరచడానికి ప్లానింగ్ కమిషన్ ప్రయత్నిస్తోంది.

దేశంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి 1950 లో కంటె 53లో 44 లక్షల టన్నులు పెరిగిందని ప్లానింగ్ కమిషన్ చెబుతోంది. కాని రెండోవైపున అధిక సంఖ్యాకులైన రైతులు, వ్యవసాయ కూలీలు, పట్టణాల్లోని ప్రజానీకం ఈ అధికోత్పత్తివల్ల ఎంత బాగుపడ్డారో చూస్తూనే ఉన్నాం. సాగుబడి భూమిలో అధిక భాగం భూస్వాముల గుత్త ఆస్తిగా ఉన్నంతకాలం అధిక సంటలవల్ల సామాన్య ప్రజలు ఎట్టి మేలు పొందజాలరనేది స్పష్టం.

గత మూడేండ్లలో ప్రజల జీవనస్థాయి పెరిగిందనడం కంటె వచ్చి జబ్బుగా మరొకటి లేదు. ఏరాష్ట్రంలో చూచినా ప్రజలు వృత్తులు పోయి తిండికోసం, బట్టకోసం ఏడేపాట్లు వర్ణనాతీతం. వర్తకులు, పెట్టుబడిదార్లు కూడా విదేశాల పోటీకి తట్టుకోలేక, విపరీతమైన పన్నుల భారంతో కొట్టుమిట్టాడుతున్నారంటే, పరిస్థితి ఎంత విషమించిందో తెలుసుకోవచ్చు.

గత మూడేండ్లలో పంచవర్ష ప్రణాళిక సాధించిన అభ్యుదయం శూన్యం. దాని పేరుతో కాంగ్రెసు పాలక వర్గం అనుసరించే విధానాలు ప్రజల్లో రోత పుట్టిస్తున్నాయి. కాంగ్రెసు ప్రభుత్వం బ్రిటిష్ జాతీయవాదులతో సంబంధాలు తెంచుకోనంతకాలం, భూస్వాముల – గుత్తపెట్టుబడిదారుల ప్రయోజనాలను కాపాడుతూన్నంతకాలం ప్రజలకు యీ బాధలు తప్పవు. ఇట్టి ప్రజావ్యతిరేక విధానాలతో పరిపాలన సాగించే కాంగ్రెసుప్రభుత్వంపోయి దాని స్థానే నిజమైన ప్రజాప్రభుత్వం ఏర్పడాలి. ఇదే ప్రజలవాంఛ. ఇదే ప్రజాస్వామ్య వాదుల లక్ష్యం.

రాయలసీమ కోస్తా ఆంధ్రుల ఐక్యత

'గుండ్లకమ్మజిల్లా' మహాసభలో వక్తల ప్రసంగాలు

మార్కాపురం, జనవరి 15

గుంటూరు జిల్లాలో వెనుకబడిన పల్నాడు, వినుకొండ తాలూకాలు, నెల్లూరు జిల్లాలోని పొదిలి, కనిగిరి, దర్శి, కందుకూరు తాలూకాలు, కడప జిల్లాలోని బద్వేలు తాలూకా, కర్నూలు జిల్లాలోని మార్కాపురం, కంభం తాలూకాలతో ఒక కొత్త జిల్లా నిర్మాణం రాయలసీమ, కోస్తా ఆంధ్రుల మధ్య ఐక్యత చాటుతుందనే విశ్వాసం వెలిబుచ్చుతూ నిన్నటినాడు ఇచ్చట జరిగిన 'గుండ్లకమ్మ జిల్లా' మహాసభలో పమిరు వక్తలు ప్రసంగించారు. మహాసభకు డాక్టర్ యస్. వెంకటేశ్వర్లుగారు అధ్యక్షత వహించారు.

చుట్టుపట్లనున్న వివిధ తాలూకాల నుండి సుమారు రెండువేలమంది ప్రజలు మహాసభకు హాజరయ్యారు.

సభాధ్యక్షులు డాక్టర్ యస్. వెంకటేశ్వర్లుగారు ఉపన్యసిస్తూ, పైన పేర్కొన్న తాలూకాలలోను, సరిహద్దుల ప్రతిపాదిస్తున్న జీవనది గుండ్లకమ్మ పేరు పెట్టాలనీ, మార్కాపురం కేంద్రంగా జిల్లా కేంద్రంగా చేయాలనీ సూచించారు.

పైన చెప్పబడిన తాలూకాల నుండి బద్వేలును తొలగించవలసిందిగా శ్రీ పొణవాటి చెన్నయ్యగారు పెట్టిన సవరణను కమిటీ నిర్లక్ష్యానికి వదలి పెడుతూ, తక్కిన తాలూకాలలో గుండ్లకమ్మ జిల్లా ఏర్పడాలనే ప్రజల తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించబడింది.

నవచైనా ప్రజలలో శాస్త్రీయ దృక్పథం

శ్రీ నిర్మల భట్టాచార్య ప్రసంగం

బరంపురం జనవరి 14

నవచైనా ప్రజలు ఎట్టి గుడ్డి నమ్మకాలకు లొంగక ప్రతివిషయాన్ని శాస్త్రీయ దృక్పథంతో చూస్తున్నారని నిన్నటిదినం ఇచ్చట జరిగిన ఒక సభలో ఉపన్యసిస్తూ బెంగాల్ లెజిస్లేటివ్ కౌన్సిల్ ప్రభుత్వపక్ష నాయకుడు శ్రీ నిర్మల భట్టాచార్య ప్రకటించారు.

కార్మికులు, కర్షకులు విద్యను అభివృద్ధి చేసుకొని, తమ తమ రంగాలలో పరీక్షించుకుంటున్నారని ఆయన చెప్పారు. సామాన్యులను దృష్టితో పెట్టుకొని ప్రతిదాని అర్థాన్ని చేసుకుంటున్నారని చెప్పారు.

నవచైనా అధ్యక్షులు మావో త్సే తుంగ్ కి నిత్య జీవితమనేది, అంటరాని ఆర్థిక స్వాతంత్ర్యం కావాలని ఆయన నమ్ముతున్నారని చెప్పారు. ఇట్టి స్వాతంత్ర్యం పొందడం కోసం అభ్యుదయమార్గాన పురోగమించ జాలదని నొక్కి వక్కాణించారు.

ఆచార్యులు కేవలం కమ్యూనిస్టు పార్టీతో మీటింగులు పెట్టి పోయినప్పటికీ, దేశపురోభివృద్ధికి అందరూ కలిసి అన్యోన్యంగా పాటుపడుతున్నారని ఇదొక ముఖ్యమైన మార్పని శ్రీ భట్టాచార్య చెప్పారు.

తిరువాన్కూరు-కొచ్చిన్ ఎన్నికలు (4)

ప్రజాతంత్ర స్థాపనకు ప్రతిపక్షాల విజయం

అత్యావసరం: శ్రీ గోవిందన్ నాయర్ ఉద్ఘాటన

["విశాలాంధ్ర" ప్రత్యేక విలేఖరి]

"తిరువాంకూరు-కొచ్చిన్ ఎన్నికలకు కాంగ్రెసు, ప్రతిపక్షాలు కూడ విశేష ప్రాముఖ్యత నిస్తున్నాయి. ప్రజాతంత్ర విధానాలకు గోరీకడుతున్న కాంగ్రెసుపై ప్రతిపక్షాలు పొందే జయం ప్రజల విజయం. ప్రపంచంలోని ప్రతీపశక్తుల అంచనాల కదో దెబ్బ" అని కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ గోవిందన్ నాయర్ ఉద్ఘాటిస్తున్నారు.

తిరువాన్కూరు – కొచ్చిన్ ఎన్నికల సమయంలో విస్తృత ప్రాతిపదికపై సాధించిన కాంగ్రెసేతర సంఘటనతో ప్రజల్లో నూతనోత్సాహం వెల్లివిరిసింది.

ఈ సంఘటన నిర్మాణం విషయంలో జాతీయపక్ష సంఘటనలో భేదాభిప్రాయాలు ఏర్పడటంతో దిగాలుపడి చూస్తున్న ప్రజలు, ఇటువంటి బ్రహ్మాండమైన సంఘటన ఏర్పడ్డంతో విజయం తథ్యమేనన్న ధైర్యంతో ఎన్నికల సమరంలో ఉరకలుకుతున్నారు.

గత జనవరి ఎన్నికలలో కాంగ్రెస్ 45 సీట్లు మాత్రమే గెల్చుకుంది. ఒక సంవత్సరం దుష్పరిపాలన తర్వాత అంత కన్నా ఎక్కువ వోరగబోతుందనే నేడు ఏమీలేదనే జనసామ్యమైంది.

త్రికోణంలో ఒక కాంగ్రెసు తర్కబద్ధ సమావేశంలో స్థానిక కాంగ్రెసు నాయకులు కొంతమంది కేథలిక్ నాయకులు కాంగ్రెసుకు వోటు చేయవద్దని ఇచ్చిన ప్రకటనను ఉదహరించి "డబ్బు కయితే డబ్బు రాదన్నమాట" అని దిగాలుపడినా నాడట తీన్నిబట్టి కాంగ్రెస్ ఎన్నికలఫలితాలడబ్బాలో మడి పెట్టబడి వున్నాయని స్పష్టమవుతుంది.

ప్ర. సో. పార్టీ ఉత్సాహంగా కమ్యూనిస్టుపార్టీతో కలిసి ఎన్నికల ప్రచారం సాగిస్తున్నారు. ఎన్నికల తర్వాత కూడా కలిసి పని చేద్దామని త్రికోణంలో ప్ర. సో. అనుచరులు అంటున్నారు.

వామపక్ష సంఘటన కన్వీనరు జాన్ మ్యాథ్యూను ఎన్నికల ఫలితాల్లో పుంటాయని ప్రశ్నించగా గత ఎన్నికల్లో కాంగ్రెసేతర పక్షాలకు సుమారు 20 లక్షల వోట్లు పడ్డాయి (మొత్తం వోట్లు 85 లక్షలు) ఈసారి అంతకన్నా ఎక్కువ వోట్లు పడ్తాయనటంలో సందేహంలేదు అన్నారు.

గత ఎన్నికల్లోనూ, ఇటీవలవరకూ కాంగ్రెసుకు బలపరుస్తూ వచ్చిన మత్రికలు, కాంగ్రెసు విధానాలను తీవ్రంగా విమర్శిస్తున్నాయి. కమ్యూనిస్టులూక్తి ఇతరుల్లా అధ్యాత్మంగా ఉండరు కదా అని సంపాదకీయాలు వ్రాస్తున్నాయి.

ఈ ఎన్నికల్లో కాంగ్రెసుకు వ్యతిరేకంగా ప్రముఖంగా పోటీచేస్తూన్న కమ్యూనిస్టుపార్టీ నాయకుడు ఎస్. ఎస్. గోవిందన్ నాయర్‌ను కలవగా "ఈ ఎన్నికల్లో మీరు గెలిచి ప్రభుత్వంలోకొస్తే ప్రజలకేమి చేస్తారని అడిగా.

"మేము ప్రజలకు అరచేతిలో స్వర్గం ఏమీ చూపించటంలేదు. అని చేస్తాం, ఇని చేస్తాం అని వాగ్దానాలేమీ చేయటంలేదు. కేంద్రంలో కాంగ్రెసు ప్రభుత్వం ఉంటుందని, ఆ పరిమితుల్లోనే మేము పనిచేయాలని మాకు గుర్తుంది. మేము అధికారంలోకివస్తే, ప్రజలకు తక్షణం ఉపశమించే కొన్ని పనులను మాత్రమే చేయగలం. రైతు, కూలీ, కార్మిక, తరితర ప్రజాసంఘాల ఏ తక్షణ డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని కోరుతున్నారో, ఆ తక్షణ డిమాండ్లను నెరవేర్తాం. భూములు నుంచి తొలగించటాన్ని ఆపివేయటాలు గ్యారంటీ చేయాలా, బహుముఖ అభివృద్ధి పథకాలను అట్టి ఒకేపన్ను విధించాలని, కార్మికుల ప్రతిపని అక్కడ చేయబడుతుంది అన్నాడు.

నవచైనా అధ్యక్షులు మావో ప్రతి వ్యక్తికి నిత్య జీవితావసరాలను, అంటరాని ఆర్థిక స్వాతంత్ర్యం కావాలని ఆయన నమ్ముతున్నాడని చెప్పాడు. ఇట్టి స్వాతంత్ర్యం పొందడం కోసం అభ్యుదయమార్గాన పురోగమించ జాలదని నొక్కి వక్కాణించారు.

ఆచార్యులు కేవలం కమ్యూనిస్టు పార్టీతో సమీక్షించక పోయినప్పటికీ, దేశపురోభివృద్ధికి అందరూ కలిసి అన్యోన్యంగా పాటుపడుతున్నారని ఇదొక ముఖ్యమైన మార్పని శ్రీ భట్టాచార్య చెప్పారు.

'నూయజ్ సమస్య పై బ్రిటన్ తన వైఖరి మార్చుకోవాలి'

ఈజిప్ట్ అధ్యక్షుని ప్రకటన

కైరో, జనవరి 17

పరిస్థితులు విషమించకముందే సూయజు కాలువ సమస్యపట్ల బ్రిటన్ తన వైఖరి మార్చుకోకపోతే, మధ్య ప్రాచ్యంలో తన మిత్రులందరినీ బ్రిటన్ పోగొట్టుకొంటుందని, ఈజిప్ట్ అధ్యక్షుడు నజీబ్ ఒక ఇటలీ పత్రికా విలేఖరికి తెలియజేశారు.

"బ్రిటన్ వైఖరిలో మార్పు వస్తుందా? బ్రిటిష్ రాయబారి రాల్ఫ్ స్టీవెన్‌సన్ తన పదవిలో తిరిగి రాయబారాలు జరపవలసిందిగా బ్రిటన్ ఉత్తరువు పంపిందా?" అని ఈ విలేఖరి ప్రశ్నించగా జనరల్ నజీబ్ ఇలా జవాబిచ్చాడు:

"బ్రిటన్ తన వైఖరిని మార్చుకోలేదు. మేము ఈజిప్ట్ ప్రయోజనాల దృష్ట్యా మా విధానాన్ని రూపొందించుకున్నాం. పరిస్థితులు విషమించకముందే బ్రిటన్ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలి. లేదా ఈ ప్రాంతంలో ఇంకా ఎవరైనా స్నేహితులు మిగిలివుంటే, వారిని బ్రిటన్ పోగొట్టుకొంటుంది."

మరో ప్రశ్నకు జవాబు చెబుతూ ఈ విషయంలో అమెరికా జోక్యం కలుగచేసుకుంటూనా లేదా అన్నది కాలమే నిర్ణయిస్తుందని నజీబ్ అన్నాడు.

బ్రిటన్‌లో 40 వేల విద్యుత్ కార్మికుల దేశవ్యాపిత సమ్మె

లండన్, జనవరి 17

బ్రిటిష్ విద్యుత్ తయారీలో కీలకస్థానాల్లో ఉన్న కార్మికులు 40 వేల మందికిపైగా రేపు దేశవ్యాప్తంగా ఒకరోజు సమ్మెజరుపుతారు.

ఈ దేశవ్యాపిత సమ్మె జరపడానికి తొలిచర్యగా, కొన్నాళ్లనుండి కీలక పరిశ్రమల్లోని విద్యుత్ కార్మికులు 'గెరిల్లా' సమ్మెలు జరుపుతూ వచ్చారు. బ్రిటన్‌లో నిర్మింపబడుతూన్న ప్రథమ అణుశక్తి ఉత్పత్తి కేంద్రంలో కూడా ఈ సమ్మె సాగింది.

విద్యుత్ కార్మికుల వేతనం పెంచవలసిందిగా చేస్తూ వచ్చిన విజ్ఞాపనలను అధికారులు తెల్కచేయకపోవడమే కల్లు ఇచ్చారు ఈ సమ్మెకు పూనుకున్నారు.

ఇతరత్రా సాగిన "గెరిల్లా సమ్మె"ను గురించి ఆలోచించేందుకు బ్రిటిష్ మంత్రివర్గం సమావేశమవుతుంది.

పశ్చిమ గోదావరిజిల్లా వర్తకమండలి ఎన్నికలు

ఏలూరు, జనవరి 15

పశ్చిమ గోదావరిజిల్లా సంయుక్త వర్తక మండలి స్వర్ణజయంతి సమావేశం గతవారంలో జరిగిన సందర్భంలో శ్రీ కట్టా సుబ్బారావుగారు అధ్యక్షులుగను, శ్రీ కందుల వెంకట రాధాకృష్ణరావు, శ్రీ సింహాద్రి కృష్ణారావు, శ్రీ సామంతుల వెంకటేశ్వరరావుగార్లు ఉపాధ్యక్షులుగను, శ్రీ మండా జగన్నాథరావుగారు కార్యదర్శిగాను, శ్రీ మాలే వెంకటనారాయణ, కాకి మూర్తి సత్యనారాయణగార్లు సహాయ కార్యదర్శులుగను, శ్రీ మసంపల్లి వీర రాఘవులుగారు కోశాధికారిగాను ఎన్నుకోబడ్డారు.

తునిలో ఫైర్ స్టేషన్ స్థాపించుటకు అధికారుల సుముఖత

తుని, జనవరి 14

తునిలో ఫైర్ ఇంజను స్టేషను స్థాపించాలని తుని తాలూకా కమ్యూనిస్టు కమిటీ సెక్రటరీ యిచ్చిన జవాబుపై తూర్పు గోదావరి జిల్లా ఫైర్ ఆఫీసరు శ్రీ ఎ. రాఘవాచార్యులు గారు 12 వ తేదీన తుని, పాయకరావుపేటలు సందర్శించి తుని తాలూకా కమ్యూనిస్టుపార్టీ సెక్రటరీని కలుసుకుని వివరాలు తెల్సుకున్నారు తునిలో ఫైర్‌స్టేషను వుండవలసిన అవసరాన్ని తమ వారు గుర్తించారు. పరిసర గ్రామాలలో ఎక్కువగా జరగుచున్న అగ్నిప్రమాదములవలనా, ఎటు లాగినా 60 మైళ్ల దూరము నుండి సహాయము వచ్చుట ఆలస్యమగుచుండుటవలనా, ఫైరుస్టేషను అవసరమేనని ఆఫీసరుగారు అభిప్రాయ పడ్డారు అట్టి ఏర్పాటుకు సుముఖంగా వున్నారు.

మా విజయం మీ విజయం మేము ఎన్నికల్లో గెలవటం మా భాగ్యతే కాక మీ భాగ్యత కూడాను. కాబట్టి మాకు అన్నివిధాల ముఖ్యంగా ధనం రూపంలో మాకు సహాయం చేయవలసిందిగా మీ ఆంధ్రప్రజలను కోరుచున్నాము."

బంజరుభూముల కొరకు తీవ్ర ప్రజాందోళన

సాగించాలని గుంటూరుజిల్లా రైతు, కూలీనాయకుల ప్రకటన

గుంటూరు, జనవరి 17

బంజరు భూముల పంపకం విషయమై రైతు-కూలీలు పెద్ద ఎత్తున ఆందోళన సాగించి ప్రభుత్వంపై వత్తిడి తీసుకురావాలని సూచిస్తూ గుంటూరుజిల్లా రైతు – కూలీ సంఘాల కార్యదర్శులు శ్రీ కొరటాల సత్యనారాయణ, శ్రీ దోనేపూడి మోహనరావుగార్లు యీ దిగువ ప్రకటన చేస్తున్నారు.

కృషిచేసుకొంటున్న బంజరు భూములను రాజకీయ బాధితులు కిచ్చడం అక్రమమని, రాజకీయ బాధితుల కిచ్చిన సదుద్దేశాన్ని వక్రీకరించి ఎన్నికల అనంతరం నుండి తీవ్ర ఆందోళన జేశాం. బంజరులను ఆయా ప్రాంతాల రైతుకూలీలకే ఉచితంగా ఇవ్వాలని, మార్కెట్ విలువ తగవని, సాగుకు లాయక్కైన ఏ ఘారెడ్డు బంజరులను పేదలకే పంచాలని పోరాడుతూ వచ్చాం. సమావేశాలు జరిపి ప్రభుత్వం దగ్గరకు రాయబారాలు, యాత్రలు సాగించాం. గొంపేరు ప్రాంతంలోగాని, మరి ఇతర ప్రాంతాలలోగాని చేతివృత్తి (కాస్తా) కంటకపాలెం, అడవులదీవి, నిజాంపట్నం, తుళ్ళూరు గ్రామాలలో 800 మందికి పైగా అరెస్టయినప్పటికీ రైతు-కూలీలు భూమినంటిపెట్టుకొని ఆందోళన, పోరాటం సాగిస్తూనే ఉన్నారు.

బయట రైతు-కూలీల ఆందోళనతోపాటు ఉమ్మడి ముద్రాణ శాసనసభలో యీ సమస్యపై శ్రీ కొల్లా వెంకయ్యగారు అడిగిన తీర్మానంతో ప్రభుత్వ దృష్టికి ప్రధానంగా వచ్చింది. తిరిగి ఆంధ్ర శాసనసభలో బడ్జెటుపై శీఘ్ర తీర్మానం సందర్భములో బంజరు తీర్మానం ప్రవేశపెట్టబడింది. ప్రతిపక్షంతోపాటు ప్రభుత్వ పక్షంలోని శాసన సభ్యులూ కూడ యీ సమస్యను వెంటనే పరిష్కారం చేయాలని చర్చల సందర్భములో సూచించారు. పార్టీ కక్షణ పేరుతో రెండు పిట్లల్లో కోతతీర్మానం ఓడిపోయినప్పటికీ ప్రభుత్వానికి యీ సమస్య కొరకరానిదిగా తయారైనది. యీ సమస్యను ఏదో విధంగా పరిష్కరించుకోకతప్పే లాభం లేదనే దృష్టితో ప్రభుత్వ మంత్రివర్గపు ఉపసంఘాన్ని నియమించింది. యిప్పటికైన యీ సమస్యయొక్క ప్రాముఖ్యాన్ని ప్రభుత్వం గుర్తించి సందుకు సుఖమే.

కాని యీ ఒకపు ఉపసంఘాల అనుభవము మనకు తక్కపోలేదు. ఉమ్మడి ముద్రాణ ప్రభుత్వం గొంపేరు బంజరు సమస్యను పరిష్కరించడానికి స్పెషల్ కలెక్టరును నియమించింది. కాని అతని సూచనలు ఏమిటో యిప్పటివరకు తెలియదు. గొంపేరు ప్రాంతంలో బ్రహ్మయరెడ్డులు యింకా జరుగుతూనే ఉన్నాయి. ఆ సమస్య యింకవరకు పరిష్కారంకాలేదు.

అందు వలన మంత్రివర్గపు ఉపసంఘంపై మనం ఎట్టి భ్రమలు పెట్టుకొన్న లాభంలేదు. అన్ని ప్రాంతాలలోను, తాలూకాలలోను బంజరుసభలు సమావేశాలు జరిపి మన కోర్కెను ప్రభుత్వ దృష్టికి మరొకసారి తీసుకురావాలి. యీ సమస్య పద్దెనిమిదేండ్ల సమావేశానికి ముందే పరిష్కరించాలని ప్రభుత్వంపై ఒత్తిడితీసుకురావాలి.

కాబట్టి మొన్నటి శాసనసభాసమావేశములో వివిధపక్షాలకు చెందిన 40 మంది శాసనసభ్యులు ప్రభుత్వానికి యిచ్చిన మెమొరాండంలోని నిర్దిష్ట కోర్కెలపై పెద్దఎత్తున ఆందోళన చేస్తూ మహాబర్లస్తై లక్షలాదిగా సంఘాలు సేరించి ఫిబ్రవరి 10 వ తేదీన గుంటూరులో జరిగే జిల్లా బహిరంగ సమావేశాలు జయప్రదం చేయవలసిందిగా రైతు, కూలీలకు విజ్ఞప్తి చేస్తున్నాం.

పోలేటి ప్రాజెక్టు వెంటనే నిర్మించాలని అభ్యర్థన

కర్నూలు, జనవరి 16

నెల్లూరుజిల్లా పోలేటి ప్రాజెక్టు కమిటీ అధ్యక్షులు శ్రీ, లత్తుల కరుణాకర్ తదితరులు శాసనసభ్యులు శ్రీ నలమోతు చెంచు రామాచార్యులుగారి ద్వారా ఇటీవల ఉప ముఖ్యమంత్రి శ్రీ సీలం సంజీవరెడ్డిగారిని కలుసుకొని ఒక మెమొరాండం సమర్పించారు.

నిరుపయోగంగా ఉన్న పోలేటి నదికి ప్రాజెక్టు నిర్మించి ఆ పరిసర గ్రామాలలో కృషికాభివృద్ధికి తోడ్పడాలని మెమొరాండములో పేర్కొన్నారు.

మంత్రిగారు రాయబారులకు సమాధానం చెపుతూ మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టుల నిమిత్తం కేంద్ర ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రానికి కొంత ధనం కేటాయించిందనీ ఆ స్కీములలో పోలేరు ప్రాజెక్టును చేర్చి నిర్మాణాని కవసరమైన సర్వేలు తీసుకుంటామనీ తెలియజేశారు.

బోడ బంధవాగుకు సప్లయికాలువ నిర్మించాలి

ఉదయగిరి, జనవరి 16

నెల్లూరుజిల్లా ఉదయగిరి తాలూకా బోడబండ వాగుకంటి ఒక కాలువను నిర్మించి ఉదయగిరి, అప్పనపల్లి, గడ్డ వారిపల్లె మొదలగు గ్రామాల చెరువులకు నీరు సరఫరాచేసి వ్యవసాయాభివృద్ధికి తోడ్పడాలనీ, ఎంతో కాలంగా కరువుబాటకాలకు లోనైన ఆ ప్రాంతాల ప్రజల దుస్థితిని తొలగించాలని తోటకూర ఉదయగిరినుండి శ్రీ సుబ్బారెడ్డి భాదర్ శల్లిగారు వ్రాస్తున్నారు.

దర్శి తాలూకా ప్రజా సమస్యలు

మంత్రులకు శాసనసభ్యుని వివరణ

దర్శి, జనవరి 15

నెల్లూరుజిల్లా దర్శి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ యస్. కాశిరెడ్డిగారు ఈనెల 11, 12 తేదీలలో ఆరోగ్య, స్వపరిపాలన, విద్యాశాఖా మాత్యులను, ఈ మధ్య ముఖ్య మంత్రి కలుసుకొని, తమ నియోజకవర్గ ప్రజలకు ఎక్కడ కొంటున్న ఆరోగ్యం, విద్య, హాజరు హాస్టళ్ళు, మైనరు ఇరిగేషన్ ప్రాజెక్టులు, ప్రయాణ సౌకర్యాల కొరతను గురించి వారి దృష్టికి తెచ్చారు. సమగ్రమైన వివరాలతోటి మెమొరాండాలు సమర్పించారు.

తాలూకా కేంద్రంలో హైస్కూలు ఫండు ఆనుమతి మాత్రమే వున్నదనీ, అందులో ఎట్టి వసతులు లేవనీ, దానిని ప్రభుత్వ ఆనుమతిగా మార్చాలని ఆరోగ్యశాఖా మంత్రిని కోరగా, ఆశిషుమైన పబ్లిక్ బడ్జెటు నాటికి అలోచిస్తామని చెప్పారు. తాలూకాలో ఒక్క హరిజన హాస్టలుకూడ లేదనీ, దర్శి, దొనకొండలలో హాస్టళ్లు ఏర్పాటు చేయాలని కోరగా, దరికి ఇస్తామని మాటయిచ్చారు. తాలూకాలోని హైస్కూళ్లను అటు బడ్జెటు పేరుతో ఎత్తివేయరాదని కోరగా, వీలైనంత వరకు ఎత్తివేయకుండా చూస్తామని స్వపరిపాలన శాఖామంత్రి చెప్పారు.

చేనేతవారిపై ఇండ్ల పన్నులు

ఈ ఆర్థిక సంవత్సరానికి రాజమండ్రి కౌన్సిల్‌చే రద్దు

రాజమండ్రి, జనవరి 16

రాష్ట్రప్రభుత్వ ఉత్తర్వుల ననుసరించి చేనేతయే వృత్తిగాగల పౌరులకు 1953-54 సం॥ లకు యిండ్ల పన్నులు, స్థలములపన్నులు, వృత్తి పన్నులు, వగైరా ఏమియు చెల్లించవలసిన అవసరము లేదని, ఇదివరు పన్నులు వసూలుగురించి జట్టివారిపై తీసుకొనుచున్న చర్యలన్నియు రద్దు జేయాలని ఈనెల 12 వ తేదీ ఉదయం జరిగిన రాజమండ్రి మునిసిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశంలో తీర్మానించబడింది.

గోదావరి స్టేషను వద్ద యున్నదున్న రోడ్ రాకపోకల మార్గమును పూర్తిగా తీసివేసి అచ్చట యిరువైపు రైల్వేవారు చేయదలచుకున్న అభివృద్ధి పనులను పురస్కరించుకొని రవాణా మార్గము సంతోషకరంగా మార్చుజేయు నూచనలు ఏమిటో యిప్పటివరకు తెలియదు. రొంపేరు ప్రాంతంలో బ్రహ్మయరెడ్డులు యింకా జరుగుతూనే ఉన్నాయి. ఆ సమస్య యింకవరకు పరిష్కారంకాలేదు.

అందు వలన మంత్రివర్గపు ఉపసంఘంపై మనం ఎట్టి భ్రమలు పెట్టుకొన్న లాభంలేదు. అన్ని ప్రాంతాలలోను, తాలూకాలలోను బంజరుసభలు సమావేశాలు జరిపి మన కోర్కెను ప్రభుత్వ దృష్టికి మరొకసారి తీసుకురావాలి. యీ సమస్య పద్దెనిమిదేండ్ల సమావేశానికి ముందే పరిష్కరించాలని ప్రభుత్వంపై ఒత్తిడితీసుకురావాలి.

కాబట్టి మొన్నటి శాసనసభాసమావేశములో వివిధపక్షాలకు చెందిన 40 మంది శాసనసభ్యులు ప్రభుత్వానికి యిచ్చిన మెమొరాండంలోని నిర్దిష్ట కోర్కెలపై పెద్దఎత్తున ఆందోళన చేస్తూ మహాబర్లస్తై లక్షలాదిగా సంఘాలు సేరించి ఫిబ్రవరి 10 వ తేదీన గుంటూరులో జరిగే జిల్లా బహిరంగ మహాసభను జయప్రదం చేయవలసిందిగా రైతు, కూలీలకు విజ్ఞప్తి చేస్తున్నాం.

తెప్పలు

హైదరాబాద్ రోడ్డుపై లారీల ప్రయాణవేగం

మహాశయా!

జడ్చర్లనుండి కాకినాయి తోలడం ప్రారంభించిన కాటినుండి లారీలు హైదరాబాద్ విజయవాడ రోడ్డుపై రాత్రింబగళ్లు విపరీతంగా తిరుగుతున్నాయి. ఎన్ని అదనపు ట్రిప్పులు తిరిగితే అంత ఎక్కువడబ్బు వస్తుందనే ఆశతో లారీలను విపరీతమైన వేగముతో (సుమారు 50, 60 మైళ్లు) నడపటం జరుగుతున్నది. ఆ రోడ్డుపై కూర్చుండి పరిశీలిస్తే ప్రతి 2 నిమిషాలకు ఒక లారీ రాకడం – పోవడం జరుగుతూవుంది. రోడ్డుపొడుగునా అనేక గ్రామాలుండటంవల్లను, యీ రోడ్డును ప్రజలు దండుకూడా విస్తారంగా ఉపయోగించవలసి యుండడం వల్లను ప్రతిదినమూ లారీలవల్ల ఎక్కడో ఒకచోట ప్రమాదాలు జరుగుతూనే వున్నాయి.

ప్రభుత్వం ఆర్ టి సి. ఆ వెంటనే కదిలి. ప్రతిలారీ 20 మైళ్లకన్న ఎక్కువ వేగంగా పోకుండా పుణేమార్గం చూడకపోతే అనేకమంది యీ లారీల క్రింద మరణించే ప్రమాదం వుంది. ఇది జేసేలోగా ఏగ్రామం నుండి ఏ లారీపై కండెక్టరు టికెట్ వచ్చినా ఆయజమానిపైనా డ్రైవరుపైనా కూడా తక్షణమే చర్యతీసుకుని ఇద్దరి లైసెన్సులు రద్దు జేసే యేర్పాట్లుతో ప్రభుత్వం వెంటనే ఒక ఆర్డరు జారీచేయాలి.

బెజవాడ సుబ్బారెడ్డి

గంటేల్లి, జనవరి 14.

ఆంధ్ర రాష్ట్రంలోని ఆదిమ వాసులు

మహాశయా!

భారత రాజ్యాంగ చట్టము మేరకు రాజాజీ ప్రభుత్వం ఒక "ఆదిమ జాతుల సలహా సమితి"ని నియమించెను. కాని దాని జీవితము కాగితాల మీదే. అది నియమించబడి సంవత్సరము కంటె ఎక్కువ కాలము జరిగినా ఒక సమావేశము కూడ జరగలేదు.

వెనకబడిన జాతుల అభివృద్ధికై రాష్ట్రములు ప్రత్యేకమైన శ్రద్ధ చూపాలని భారత రాజ్యాంగ చట్టములో వుంది. అత్యేక మైన శ్రద్ధ చూపుటకు శాసన సభల్లో సీట్లు ఈ జాతులకొరకై ప్రత్యేకపరచి వుంచుటకు పరిమిత కాలం పరిమితే అందులో అస్పృశ్యత నాలుగేండ్లు గడించినాయి.

ఆంధ్ర ప్రభుత్వం ఆదిమ వాసుల సలహా సమితికి గాను నిబంధనలను ఏర్పాటుచేసి, ఇప్పటికే ప్రకటించినది.

ఈ సమితి సలహాలను ఆదరించి ఆచరణలో పెట్టుటేగాక, కేంద్ర ప్రభుత్వము నుండి ప్రత్యేకంగా సహ

నవసమాజ నిర్మాతల ముందడుగు

గ్రామాలను పునరుజ్జీవం చేసే యువజనోత్సవాలు

సంక్రాంతికి యావదాంధ్ర దేశంలోను జరిగిన ఆటలు, వైజ్ఞానిక కార్యక్రమాలు

విజయవాడ, జనవరి 18

ఆంధ్రదేశంలో ఆ మూల నుంచి ఈ మూల వరకు అనేక గ్రామాల్లో యువకులు సంక్రాంతి పండుగకు వివిధ ఆటల పోటీలు, వైజ్ఞానిక ప్రదర్శనాలు జరిపి గ్రామాలకు నూతన వికాసం పునరుజ్జీవం తీసుకొని వచ్చారు.

విశాఖపట్నం జిల్లా పుల్లాపురంలో సంక్రాంతికి గ్రామమండలి ప్రారంభోత్సవం జరిగింది. ప్రజలంతా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భములో జరిగిన బహిరంగ సభలో శాసన సభ్యులు శ్రీ యం. వి. శంకరరావు ప్రసంగించుతూ, ప్రజల కోర్కెలను తీర్చే ప్రభుత్వం ఇంకా రాలేదన్నారు. అధికారం లోకి రావటానికి ముందు శ్రీ తెన్నేటి విశ్వనాథం గారు చెప్పిన మాటలకు యిప్పటికీ ఏమీ పొంతనలేదు అన్నారు. మద్య నిషేధచట్టం రద్దుచేయాలని నిరుద్యోగ సమస్య పరిష్కరించాలని బంజరు భూములను పేదల కివ్వాలని ప్రజలు ఆందోళన చేయాలి అన్నారు.

సభానంతరం బుర్రకథ మొదలైన ప్రదర్శనాలు జరిగాయి.

కొత్తపేట తాలూకా

తూర్పు గోదావరిజిల్లా కొత్తపేట తాలూకాలో సంక్రాంతికి తాలూకా యువజనసంఘం ఊబలంకలో జరిపిన ఆటల పోటీలలో యువకులుమహోత్సాహంగా పాల్గొన్నారు. ఈసందర్భంలో జరిగిన సభకు 3 వేల మంది హాజరయ్యారు. శ్రీ ముళ్ళపూడి సూర్యనారాయణగారు యువజనోద్యమ ప్రాముఖ్యత గురించి మాట్లాడారు. తరువాత కొత్తపేట ప్రజానాట్యమండలివారిచే 'మాడోయుద్ధం' 'వరకట్నాలు', 'కాలికంచాయితీ బోర్డు డ్రైవరెట్ ఎస్టిమేయేమన్' వారిచే "ఎప్పుడూ యింతే" పూబలంక స్కూలు పిల్లలచే "నిజమైన సాధువు" మొదలైన నాటకాలు ప్రదర్శించబడినవి. సభకు శ్రీ చిన్నం రామకృష్ణా రెడ్డిగారు అధ్యక్షత వహించారు.

తణుకు

తణుకు పట్టణ యువజన సంఘాధ్వర్యాన సంక్రాంతికి ఆటల పోటీలు జరిగాయి. 15 వ తేదీన వృత్తిపనుల వరలో జరిగిన బహిరంగ సభలో గెల్చుకొన్న వారికి బహుమతులు పంచిపెట్టబడినవి. సభకు శ్రీ చిట్టూరి సుబ్బారావుగారు అధ్యక్షత వహించారు.

పేకేరు

పేకేరు గ్రామ యువజన సంఘం ఆధ్వర్యాన ఏలేటిపాడు, జీళ్ళ ద్రిక, పేకేరు గ్రామాల్లో సంక్రాంతికి జరిగిన ఆటలపోటీ కార్యక్రమాల్లో యువకులు చాలా ఉత్సాహంతో పాల్గొన్నారు. ఈ మూడు రోజులలో పేకేరులో ప్రతిరాత్రి వైజ్ఞానిక ప్రదర్శనాలు జరిగాయి. శ్రీ కుబ్బిరెడ్డిగారి అధ్యక్షతన 14 వ తేదీన బహిరంగసభ జరిగి ది. శ్రీ వెంకట్రామయ్యగారు ఉపన్యసించారు. ఆటలలో గెలుపొందిన వారికి బహుమతులు విశ్వబడ్డాయి.

చిడిచినాడ

వర్సాపురం తాలూకా పంచినాడలో సంక్రాంతికి జరిగిన ఆటల పోటీలలో మొత్తం 105 గురు యువకులు పాల్గొన్నారు. ఆటలు జరిగిన ప్రతిరోజూ మండలాది ప్రజలు చూడటానికి వచ్చారు. చెడుగుడులో విశాలాంధ్రటీము (పంచినాడ) గెల్చుకొంది. వేమంటీ యూనిటీటీము (పోలవరం) ద్వితీయులుగ వచ్చారు. ఆఖరు రోజున జరిగిన బహిరంగసభలో తాలూకా యువజన సంఘ కార్యదర్శి శ్రీ తుదరాజు సత్యనారాయణరాజుగారు యువకుల కర్తవ్యాలు గురించి మాట్లాడారు. గెల్చుకొనినవారికి బహుమతులు పంచబడినవి.

పాలకొల్లు

సంక్రాంతికి పాలకొల్లులో జరిగిన యువజనసంఘాధ్వర్యాన జరిగిన ఆటల పోటీలలో కేవలం పట్టణంనుండే 16 చెడుగుడు టీములవచ్చి పాల్గొన్నాయంటే-యువజనసామాన్యం అందరూ ఆటల కార్యక్రమంవైపు ఎంత ఎక్కువగా ఆకర్షించబడింది అర్థమవుతుంది.

ఆటలతోపాటు నాటికలు, పాటలు, ఉపన్యాసాలలో కూడా ఇక్కడ పోటీలు జరిపి అన్ని తరగతుల యువకులకు ఆదర్శవంతమైన కార్యక్రమం చూపారు. ఈ పోటీలు యావత్తూ పట్టణప్రజలను ఆకర్షించాయి పోటీలు జరిగిన మూడురోజులు వందలాది ప్రజలు చూడడానికి వచ్చారు.

చెడుగుడులో మండెలం 'ఎ' టీము విన్నర్సుగానూ, గెల్లా టీము రన్నర్సుగానువచ్చారు. వరుసు 'పొడుగు'హామలులో శ్రీ పి. వెంకటసుబ్బారావు ప్రథమలుగ, శ్రీ కె. కనకసాంబశివరావు ద్వితీయులుగ వచ్చారు. నాటికల పోటీలలో "పనిమ్మెంటు" అను నాటిక గెలుపొందింది. పాటల పోటీలలో చీరల కోటేశ్వరరావు ప్రథములుగా, సోలోజు సూర్యనారాయణ ద్వితీయులుగను, ఉపన్యాస పోటీలో వుమిశెట్టి రంగారావు ప్రథములుగను గుమ్మలూరి నరసిహారావు ద్వితీయులుగను గెల్చుకొన్నారు.

15 వ తేదీన జరిగిన బహిరంగ సభలో జిల్లా కమ్యూనిస్టు కమిటీ సభ్యులు శ్రీ అత్తులూరి సర్వేశ్వరరావుగారు ప్రసంగించుతూ ఈ ఆటల కార్యక్రమం ద్వారా గ్రామాలలో ఇన్నాళ్ళుగ పాతుకొని పోయిన జాడ్యాలు, కోడిపందాలు మొదలైన దురాచారాలు ఏవిధంగా పెకలించబడుతున్నదీ, గ్రామసీమలను ఏ విధంగా పునరుజ్జీవం చేస్తున్నదీ వివరించారు. బ్రిటిష్ దోపిడీకుండి దేశాన్ని విముక్తి చేయనిదే ఆర్థిక సంక్షోభం తొలగదనీ, యువకుల నిరుద్యోగం పరిష్కారంకాదని అన్నారు.

పాక్ అమెరికా సైనికసంధిని గర్హించుచున్న, కొరియాలో అమెరికా కుట్రను నిరసిస్తూ తీర్మానాలు చేయబడ్డాయి.

పోడూరు

నర్సాపురం తాలూకా పోడూరు గ్రామంలో సంక్రాతి కార్యక్రమ మండలంలో ఆటలు - వైజ్ఞానిక పోటీలు జరిగినవి. రాత్రి జరిగిన బహిరంగ సభలో శ్రీ నెక్కలపూడి రామారావుగారు మాట్లాడుతూ యువకులు సంఘాభివృద్ధికి ఏ విధంగా ఆదర్శంగా నుండు నిలబడి పనిచేస్తున్నారో వివరించారు. సమాజాభివృద్ధికి యువకులంతా విశ్వమై సంఘాలలోచేరి ప్రతి సభ్యులూ ప్రజలకు ముందుండాలని కోరారు.

ఏలూరు తాలూకా

సంక్రాంతికి ఏలూరు తాలూకా పాలగూడెంలో యువకులకు బాలురకు వేర్వేరుగా ఆటల పోటీలు జరిగాయి మొత్తం 65 మంది పాల్గొన్నారు. సీనియర్సు చెడుగుడులో జోషీటీము, జూనియర్సులో బాలసంఘంటీము గెల్చాయి. మండలాది ప్రజలు ఈ ఆటలు చూడటానికి వచ్చారు రాత్రి జరిగిన బహిరంగసభలో పార్లమెంటు సభ్యులు శ్రీ కోండ్రు సుబ్బారావుగారు గెల్చుకొనిన వారికి బహుమతులు పంచిపెట్టారు. శ్రీ సేతు పోతురాజుగారు యువకుల కర్తవ్యం గురించి మాట్లాడారు. సభకు దండనపోయిన ఆంజనేయులుగారు అధ్యక్షత వహించారు

కొక్కిరపాడు

కేంపాడు గ్రామాల యువకులు మండుకువచ్చి 11 గ్రామాలకు కలిపి కొక్కిరపాడులో ఆటల పోటీలు జరిపారు ఈ సందర్భంలో జరిగిన బహిరంగసభకు పెద్దిరెడ్డి ప్రజలు వచ్చారు. నందిగం రామచంద్రరావు, కాసనసభ్యులు శ్రీ గారపాటి సత్యనారాయణగార్లు పాల్గొన్నారు. సభానంతరం 'పేదపిల్ల' నాటకం ప్రదర్శించబడింది. తాలూకా యువజన సంఘనిధికి గ్రామ యువకులు రు. 5 ఇచ్చారు. గెలుపొందిన టీములకు మెడికప్పులు, పుస్తకాలు బహుమతి యివ్వబడినవి.

చినవోగిరాల

నర్సాపురం తాలూకా చినవోగిరాలలో సంక్రాంతికి బాలసంఘం వార్షికోత్సవం జరిగింది. అనేక రకాల ఆటలు, పాటలు, నృత్యాలు సంబంధించిన విషయాలు - మొదలైన వాటిలో పోటీలు జరిగాయి యువకులకు బాట్ మింటన్ పోటీలు జరిగాయి. మొత్తం 150 మంది పాల్గొన్నారు 15 వ తేదీ సాయంత్రం పెద్ద టోర్నమెంటు జరిగింది. తర్వాత శ్రీ కడియాల పరశురామయ్యగారి అధ్యక్షతను జరిగిన సభలో ఆట పోటీలలో గెలిచినవారికి బహుమతులు పంచిపెట్టబడినాయి

యార్లగడ్డ

సంక్రాంతికి జిల్లా తాలూకా యార్లగడ్డలో 3 రోజులపాటు ఆటలపోటీలు ఉత్సాహంగా జరిగాయి. 14 వ తేదీ రాత్రి బహిరంగసభ జరిగింది. బహుమతులు పంచిపెట్టబడ్డాయి. తాలూకా కమ్యూనిస్టు కార్యకర్తలు శ్రీ మాలెంపాటి భాస్కరరావుగారు ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై ఉపన్యసించారు. విచిత్ర వేషాలు ప్రదర్శన 'కన్యక' జానపదకథ చెప్పబడింది. రు. 225/- ల విలువగల బహుమతులు పంచిపెట్టబడినవి.

దొండపాడు

గుడివాడ తాలూకా దొండపాడు గ్రామంలో సంక్రాంతికి ఆటల పోటీలు జయప్రదంగా జరిగాయి. మండలాది ప్రజలు ఈ పోటీలు చూడటానికి వచ్చారు

పోటీలలో గెల్చుకొనినవారికి బహుమతులు పంచిపెట్టబడినవి.

బాపట్ల

బాపట్ల బాలసంఘం ఆధ్వర్యాన సంక్రాంతి ఆటలపోటీలు వేడుకగా జరిగినవి. శ్రీ కొత్తపల్లి మండలిలో ఈ సందర్భంలో జరిగిన సభలో శ్రీ చిమటల వెంకటేశ్వర్లు, శ్రీ సుందరరావు, శ్రీ మద్దులూరి రామకృష్ణ, శ్రీ మురళిగార్లు బాలబాలికల పురోభివృద్ధి గురించి మాట్లాడారు. కత్తుల వెంకటేశ్వర్లు శ్రీ బి. వి. నరసింహారావుగారు వ్రాసిన గేయాలు పాడారు. శ్రీమతి కనుపర్తి వరలక్ష్మమ్మగారు ఆటల పోటీలలో గెల్చుకొనిన వారికి బహుమతులు పంచారు. తదుపరి దొంగ పెళ్ళి అను నాటిక ప్రదర్శించారు. నాటిక రచించిన చిరంజీవి కొంపల్లి శేషతల్పశాయిని కలువురు అభినందించారు. బహుమతులుకూడా యిచ్చారు.

పత్తేఖాన్‌పేట

నెల్లూరుజిల్లా పత్తేఖాన్ పేటయువజనసంఘం ఆధ్వర్యాన సంక్రాంతికి సి. ఎ. యమ్. స్కూలులో మైదానములో చెడుగుడు, కబడ్డీతోటు మొదలగు ఆటలపోటీలు జరుపబడినవి. ఎక్కువ ఉత్సాహంతో యువకులంతా పాల్గొన్నారు

పేట ప్రముఖులందరూ వచ్చి యువకులకు ఎంతో ప్రోత్సాహం యిచ్చారు.

కడపతాలూకా

కడప టవున్‌కు రెండు మైళ్ళ సమీపంలో వుండే పూటుకూరు గ్రామంలో కడప తాలూకా యువజన సంక్రాంతి ఆటల పోటీలు జరుపబడినవి. ఆటల పోటీలలో ఆలంఖాన్‌పల్లె, పబ్బేటి, కడపటవున్, పూటుకూరు గ్రామాల యువకులు పాల్గొన్నారు ఈ ఆటల పోటీల కార్యక్రమం తిలకించుటకై చుట్టుపట్ల గ్రామాల నుండి సుమారు నాలుగైదు మండల మంది పెద్దలు, స్త్రీలు, యువకులు కదిలి వచ్చారు. ఆటల పోటీలకు ముందు పూటుకూరు యువజన సంఘం వారు వచ్చిన యువకులందరికి తేనీటి విందు చేశారు. తర్వాత జరిగిన చెడుగుడు ఆటల పోటీలో గెల్చిన పూటుకూరు, ఆలంఖాన్‌పల్లె టీములకు రైతు నాయకులు శ్రీ జి. పెద్దిరెడ్డిగారు బహుమతులు పంచిపెట్టారు.

తర్వాత రాత్రి 8 గంటలకు పూటుకూరులో శ్రీ వేపుల సుబ్బన్నగారి అధ్యక్షతను బహిరంగసభ జరుపబడింది తాలూకా రైతు నాయకులు శ్రీ యస్. నాగిరెడ్డిగారు యువజన కార్యక్రమం గురించి, యువకులు విశ్వంగా తుండలసిన అవసరాన్ని గురించి వివరించారు తర్వాత జిల్లా కమ్యూనిస్టు నాయకులు, జిల్లా రైతుసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ వై వెంకట్రామిరెడ్డిగారు లోకల్ ఎస్కిలకులనుండి నేటివరకు ఆంధ్ర రాజకీయకూలుకు క్లుప్తంగా వివరించారు. రాజధాని విషయంలో "ప్రజాస్వామ్యమా మజాకా"తో ప్రకాశం, సంజీవరెడ్డి, తిమ్మారెడ్డి వారి శిష్యులు అవలంబించిన వైఖరిని నిశితంగా విమర్శించారు.

అధ్యక్షులు యువకులను అభినందిస్తూ, ఈ కార్యక్రమానికి తోడ్పడిన పూటుకూరు గ్రామస్థుల సహకారము నకు అభినందనాలు తెలిపి, మున్ముందు యిటువంటి సభకు మార్గాలద్వారా యువకులు చెడు మార్గాలు తప్పుకు త్యజించ గలరని, అందుకు తగిన కృషి చేయాలని కోరుతూ ముగించారు సభ జయప్రదంగా ముగిసింది.

కానూరు పెండ్యాల పోలీసు క్యాంపు

వెంటనే ఎత్తివేయాలని కొవ్వూరు బహిరంగసభ తీర్మానం

కొవ్వూరు, జనవరి 16

కానూరు, పెండ్యాల గ్రామస్థులపై అమలు జరుపుతున్న 144 వ సెక్షను రద్దుచేయాలని, అచ్చటనున్న పోలీసు క్యాంపును వెంటనే ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ నిన్నటి దినం కొవ్వూరుపట్టణంలో జరిగిన బహిరంగ సభలో తీర్మానించ బడింది. కాసన సభ్యులు శ్రీ పిన్నమనేని రామచంద్రరావుగారు సభకు అధ్యక్షత వహించారు.

సభలో శ్రీ మారెళ్ళ నరసింహారావుగారు ప్రసంగిస్తూ, గోదావరి జిలాలను ఇంజనుద్వారా తోడుకొనిన వారికి ప్రభుత్వం పెన్షనీలు చేయకూడదన్నారు పి. డబ్లుయువారు అవలంబించు అవకతవకలను బట్టబయలు చేశారు.

తర్వాత కానన సభ్యులు శ్రీ కొరపాటి పట్టాభిరామయ్యగారు ఉపన్యసిస్తూ, కాంగ్రెసు ప్రజాస్వామ్యమును తూర్పార బట్టారు. ప్రజా ఉద్యమాల ద్వారానే మన కోర్కెలను సాధించుకో గలమని నొక్కి చెప్పారు

సభలో ఆమోదింపబడిన మరికొన్ని తీర్మానాలు ఇవి :

ఆంధ్ర ప్రభుత్వము వెంటనే రైతుల తరపతి చెడకుండా మారుటోరియం ప్రకటించి రైతులపై వడ్డీబాణాసారల వత్తిడి లేకుండా రక్షణ కలుగజేయాలి. కడెమ్మ రిజర్వాయరు నట్టి గోదావరినుండి అందులోనికి నీరు నిలువజేసి కొవ్వూరు, పోలవరం తాలూకాలకు ఉపయోగపడేటట్లు చేయుటకు పూనుకోవాలి. కొవ్వూరు, పోలవరం తాలూకాలకు వ్యవసాయ ఉపయోగానికి వెంటనే విద్యుచ్ఛక్తి సప్లయి చేయాలి.

'జపిహాందారులకు పరిహారం కూడదు'

కడుమూరు బహిరంగసభలో యువజననాయకుని ప్రసంగం

కర్నూలు, జనవరి 16

ప్రజోపయోగకరమైన పని ఏదైనా చేయాలన్నాడబ్బులేదనిప్రభుత్వం సాకుచెప్పే కంటేజమీందార్లకు ఇచ్చే నష్టపరిహారం నిలుపుదేసుడంద్వారాడబ్బులివ్వవచ్చునని మొన్నటి దినం నంద్యాలలో కర్నూలు తాలూకా కడుమూరులో జరిగిన బహిరంగసభలో మాట్లాడుతూ కర్నూలు జిల్లా యువజన సంఘ కార్యదర్శి శ్రీ ఎస్. గఫూర్ గారు సూచించారు

ప్రభుత్వాదాయం పెంచుకోవడానికి మద్యపాన నిషేధం రద్దుచేయాలని, రాష్ట్రంలోని 84 లక్షల ఎకరాల బంజరు భూములను సాగుకివ్వాలని కూడా ఆయన కోరారు.

తాలూకా యువజన సంఘ కార్యదర్శి శ్రీ వై శ్రీరాములుగారు సభా ప్రారంభంలో మాట్లాడుతూ, ఆంధ్ర రాష్ట్రం సాధించుకున్న తరువాత జరుగుతున్న తొలి సంక్రాంతి యిదే నన్నారు. అనురజీవి శ్రీ పొట్టి శ్రీరాములుగారికి జోహార్లు అర్పించారు.

తర్వాత సభాధ్యక్షులు శ్రీ మండ్ల సుబ్బారెడ్డిగారు మాట్లాడుతూ, కర్నూలు జిల్లాలోనే 6 లక్షల యువకులు బంజరుభూమి కలదని, ప్రభుత్వం దానిని పేద రైతుకూలీలకు సాగుకు యివ్వాలని కోరారు. ఆ విధంగా చేసినట్లయితే నందికొట్కూరు తాలూకాలోనే 25 వేల ఎకరాలభూమి సాగవుతుందని చెప్పారు. ఇందుకు తోడు సిద్ధాపురం ప్రాజెక్టు, పరదరాజులు ప్రాజెక్టు, తంగడంచలగూడెం పూర్తి చేయడం ద్వారా వేలాది ఎకరాల భూమిని సాగునీరు మార్చవచ్చునని సూచించారు.

తర్వాత కడుమూరు యువజన నాట్యకళ దళి వారిచే 'పెత్తందారు' నాటకం ప్రదర్శించబడింది చేయుచుంది ప్రజలకు పైగా హాజరయ్యారు.

ప్రభుత్వ ఉత్తరువును ఉల్లంఘించే ఉద్యోగి

గుంటూరు మున్సిపల్ ఇంజనీయరు అక్రమాలు

గుంటూరు, జనవరి 15

ఆంధ్రరాష్ట్ర మున్సిపల్ కార్మిక సంఘం చేసిన ఆందోళన పరంగా పరిశుభ్రతకు సర్వీసు బేసిన ప్రతి మున్సిపల్ గ్యాంగ్ కార్మికునికి సర్వీసు బాయు చేయాలని ప్రభుత్వం అన్ని మున్సిపాలిటీలకు ఉత్తరవు పంపిన ఉత్తరువును అమలుజరపాలని గుంటూరు మున్సిపల్ కౌన్సిల్ వీరగ్రీవంగా తీర్మానించింది. గుంటూరు మున్సిపల్ ఇంజనీయరుగారు ఈ తీర్మానాన్ని అమలుజేయలేదు సరికదా తనయింటి వద్దరాత్రిపాలలో, పగలు పెట్టిచాకిరి చేయునిరాకరించినందుకు 20 మొదలు 34 సంవత్సరముల సర్వీసు గల్గి ఉన్న 10 మంది గ్యాంగు కార్మికులను పనినుండి తొలగించారు. ఈ విషయంలో స్థానిక మున్సిపల్ వర్కర్సు యూనియన్ మున్సిపల్ కమిషనర్, ఇంజనీయరు గార్లతో సంప్రతింపులు జరిపినా ఎట్టి ఫలితం లేకపోయింది మున్సిపల్ ఇంజనీయరుగారు రాయబార కర్తలనికి మొండిగా సమాధానం చెబుతూ గ్యాంగు కార్మికులు రోజువారీలని వారిని తన యిష్టం ప్రకారం పనినుండి తొలగించే అధికారం తనకు కలదని బ్రహ్మదేవుడు చెప్పినా - తీసివేయబడిన కార్మికులను తిరిగి పనిలో పెట్టుకోనని అన్నారు

ఇంజనీయరుగారి ఈ నిరంకుశ విధానం వలన ఎప్పుడూ చేయని పనులు కార్మికులు చేయవలసి రావటం ఎనేక ప్రమాదాలకు గురికావటం జరుగుతోంది. ఇదే విధంగా గత నెలఖరున గోడ కూలి ఒక కార్మికుడు తీవ్రంగా గాయపడ్డాడు కూడా.

ప్రభుత్వ ఉత్తరువులే లక్ష్యపెట్టని ప్రభుత్వోద్యోగి పట్ల పై అధికారులు ఎట్టి చర్య తీసుకోనియెడల కార్మికులు తీవ్రంగా నిరసించుతున్నారు (వి. వి.)

ఆంధ్రప్రెస్ కార్మికులకు ఉద్యోగాలు

ప్రభుత్వ ప్రెస్‌లో చూపాలని అభ్యర్థన

రాజమండ్రి, జనవరి 15

ఆంధ్రలో నిరుద్యోగులుగా ఉన్న ప్రెస్ కార్మికులకు ప్రభుత్వ ప్రెస్‌లో పనులు కల్పించాలి అని కోరుతూ రాజమండ్రి ప్రెస్ వర్కర్సు సర్వసభ్య సమావేశంలో ఒక తీర్మానంచేశారు. సమావేశానికి శ్రీ దుంగల అప్పలస్వామి గారు అధ్యక్షత వహించారు. రాష్ట్ర సంఘాధ్యక్షులు శ్రీ బరిశెట్టి అప్పారావుగారు హాజరయ్యారు.

గోదావరి జిల్లాలో నష్టపడ్డ ప్రెస్ కార్మికులకు తోడిన సహాయం చేయవలసిందిగా రామకృష్ణ మిషన్‌వారిని అభ్యర్థించుతూ మరొక తీర్మానం చేశారు.

విద్యార్థి వినతి పత్రంపై సంతకాలు చేయుట కూడా నేరమట

కురిచేడు హైస్కూలు హెడ్మాస్టరు నిరంకుశ వైఖరి

కొత్తూరు, జనవరి 15

విద్యార్థులకోర్కెలపై అసెంబ్లీకమిటీ వినతిపత్రంపై సంతకాలు చేసినందుకు ట్రాన్స్‌ఫర్ సర్టిఫికేట్ యిచ్చి పంపివేస్తానని దర్శితాలూకా కురిచేడు హైస్కూలు హెడ్మాస్టరు బెదిరించారు. ఈ అనుచిత వైఖరిపట్ల తాళ్ళూరు హైస్కూలు విద్యార్థి ఫెడరేషన్ వారు నిరసన తెలుపుతూ ఒక తీర్మానం చేశారు సమావేశానికి శ్రీ కె. నరసింహమూర్తిగారు అధ్యక్షత వహించారు.

తాళ్ళూరు హైస్కూలు శాఖను వెంటనే మరమ్మతు చేయించాలని కోరుతూ మరొక తీర్మానం చేశారు.

హాస్య నటుడు శ్రీ శివరావుగారికి సన్మానం

విజయనగరంలో

విజయనగరం, జనవరి 14

హాస్య నటుడు శ్రీ కె. శివరావుగారు ఇటీవల విజయనగరంవచ్చిన సందర్భంలో స్థానిక హరిజన నాట్యమండలివారు సన్మానసభ జరిపారు. శివరావుగారి నటనా కౌశలం గురించి మలుపులు ప్రసంగించారు.

కొత్తగూడెం హాస్పిటల్‌లో గనికార్మికుల కష్టాలు

పొదుపు పేరుతో రోగులకిచ్చే రేషన్లలో తగ్గింపు

[విశాలాంధ్ర విలేఖరి]

కొత్తగూడెం, జనవరి 15

కొత్తగూడెం హాస్పిటలులో కొద్దికాలం క్రితంవరకూ రోగ పడిన కార్మికులకు ఉచిత రేషన్లు నిచ్చేవారు. ఇప్పుడు పొదుపు కార్యక్రమంపేరుతో రోగుల కిచ్చే రేషన్లను, పాలను సున్న చుట్టుతున్నారు. నిరంకుశంగా అధికారులు చేస్తున్న ఈ చర్యపై కార్మికులలోకం తీవ్ర వ్యతిరేకత తెలుపుతోంది.

కొత్తగూడెం గనికార్మికులు జబ్బుపడిగాని, లేక ప్రమాదాలకు గురి అయిగాని హాస్పిటల్‌కుపోతే హాస్పిటలులో తగినన్ని పడకలు లేకగాని, మరేకారణంచేతగాని అవుట్ పేషంటుగావుండే వారికి వారి రేషన్ కార్డు మీద యున్న మొత్తం యూనిట్లలో 56 యూనిట్లు ఉచితంగా యిచ్చేవారు, హాస్పిటల్ అధికార్లు

ఇక పోతే జబ్బుచేసిగాని, ప్రమాదాలకు గురిఅయిగాని హాస్పిటల్‌లో చేరినవారికి 14 యూనిట్లు మాత్రం మినహాయించి ప్రతి ఒక్కరికి 42 యూనిట్లు ఉచితంగా యిచ్చేవారు. ఇది ఇన్ పేషంట్లకు సంబంధించినది. ఈ పద్ధతి అనేక సంవత్సరాలుగా జరుగుతూ వస్తున్నది. కాని డిసెంబరు 1953 రెండవవారం నుండి పై పద్ధతిని మార్చివేసి కొత్త పద్ధతిని అవలంబించారు హాస్పిటల్ అధికారులు.

ఈ కొత్త పద్ధతి ప్రకారం

1. స్వల్పగాయాలు కలిగి అవుట్ పేషంటుగాయుంటే రెండు వారాలు మాత్రం ఉచితరేషన్ యిచ్చి తరువాత ఎన్నివారాలు అవుట్ పేషంటుగా యున్నప్పటికీ కార్మికులు స్వంతడబ్బుతో శక్తి రేషన్లు కొనుక్కోవాలట.

2. గనులలో ప్రమాదాలకు గురి అయి యిన్ పేషంటుగాయుంటే హాస్పిటల్‌లో అతని తండ్రికి గాను 14 యూనిట్లు మినహాయించి 28 యూనిట్లు ఉచితంగాను మిగతా 14 యూనిట్లు స్వంతఖర్చుతోను తీసికోవాలట అంటే 42 యూనిట్లకు బదులు 28 యూనిట్లే ఉచితంగా దొరకుతుంది.

3. జ్వరము, తడితర జబ్బులవల్ల యిన్ పేషంట్‌గా గాని అవుట్ పేషంట్‌గాగాని (డాక్టరుచే అన్‌ఫిట్ చేయబడినవారు) వున్న రోగులు తమ రేషన్లు స్వయంగా కొనుక్కోవాలనేకాని వీరికి రేషన్లుఇచ్చేది లేదు.

కార్మికుల హక్కులకు ద్రోహం

ఈ కొత్త పద్ధతి ద్వారా పేద్దల తరబడి కార్మికులకువున్న సౌకర్యాన్ని హాస్పిటల్ అధికార్లు ఎగబెట్టుతున్నారు కొత్త పద్ధతి అమల్లోకి రాక ముందు నాలుగు నెలల లెక్కల బట్టి చూస్తే 200 మందికి 6000 యూనిట్లు ఉచిత రేషన్ యిచ్చేవారు. అంటే 1.0 మందికి 3000 యూనిట్లు కాని ఇపుడు 100 మందికి 1000 యూనిట్లు మాత్రమే 2000 యూనిట్లు యెగబెడుతున్నారు.

ఇదంతా ప్రస్తుతమున్న చీఫ్ సర్జను గారి చలవ పాతపద్ధతిమార్చి కొత్త పద్ధతి రావటానికి అధికార పూర్వకంగా ఆర్డర్లు ఏమీలేవు. యూనియన్ నాయకులు వెళ్ళి అలాటి ఆర్డర్లు వున్నాయా అని అడిగితే ఎవరూచూపలేక పోయారు ఛీఫ్ సర్జన్‌గారి నోటి మాటయే చట్టమనుకుంటా అనిపిస్తుంది కంపెనీ జనరల్ మేనేజరుగారు కార్మిక యూనియన్ నాయకులు కలిసికొని మాట్లాడగా ఆ విషయం తనకు ఏమీ తెలియదని వివరాలు సేకరిస్తానని అన్నారు. తనకు తెల్సినంతవరకు లోగడ కార్మికులు అనుభవించుతున్న హక్కులకు చేటికి భంగము కలిగిందనుట అని హామీ యిచ్చారు హామీయిచ్చి వారం రోజులయినా యింతవరకు చీఫ్ సర్జన్‌గారి కొత్త పద్ధతే అమల్లోయుంది.

సమ్మెకాలంగా నష్టంవచ్చిందని, ఆ నష్టాన్ని ఎలాగైనా పూడ్చుకోవాలనే యాజమాన్యంతో ఇలాగ రోగులయిన కార్మికుల పొట్ట గొట్టటానికి కంపెనీవారు పూనుకున్నారని తెలుస్తున్నది.

టి. బి. సేనిటోరియం వార్డులో యుండే రోగులకూ హాస్పిటల్ అధికారులు పాలు యిచ్చేవారు. పొదుపు పేరుతో యిపుడు ఆ పాలసప్లయికూడ ఆపివేశారు. సర్జన్‌గారు వార్డులోకిరాగానే మందు ఏ రోగి ఎలా యున్నాడని కాళ్ళ ఎవరికి జ్వరము తగ్గింది; ఎవరు పాలు డయిట్ కొట్టివేయాలి అని ఆలోచిస్తారు. పొదుపు కార్యక్రమంలో భాగంగానే రోగులందరికి పాలుతగ్గించి అన్నము పెట్టిస్తున్నారు. పాలింటలకు సహితం పాలుగవ దినమునుండే అన్నము పెట్టించి పాలడయిట్ పూర్తిగా ఆపివేస్తున్నారు.

కార్మికులు జబ్బుచేసి అవుట్ పేషంటుగా యున్న సమయంలో కంపెనీ కార్మికులకు చేతనాలు యివ్వటంలేదు. అలాంటప్పుడు కార్మికుడు దేనితో తన రేషన్లు కొనుక్కోవాలనుకుంటారో అర్థంకాదు. అదీగాక ఎండ్లతరబడియున్న హక్కులను పోట్టన పెట్టుకోవటం దురాగతం. దీనిపై కార్మికులు క్రోధంతో కంపెనీ జనరల్ మేనేజరును కలుసుకొని ఏమంగతీతేల్చుకోవాలనుకుంటున్నారు ప్రభుత్వ దృష్టికికూడ దీన్ని తీసుకెళ్ళబోతున్నారు.

మైకా కార్మికుల విజయం

నష్టపరిహారం యివ్వాలని లేబరు ఆఫీసరు తీర్పు

గూడూరు, జనవరి 15

గూడూరు ట్రావెంకోర్ మైకాలో జనవరి 12 వ తేదీ నుండి లేబరుఆఫీసరు శ్రీ కె. సత్యనారాయణగారు కార్మిక వివాదాల గురించి జరిపిన విచారణలో గోగినేనిపురం మోహనా ఎక్స్‌పోర్టు మైకా కంపెనీలో అక్రమంగా నిలిపివేసిన 17మంది కార్మికులు వ్రాసుకున్న అర్జీని పరిశీలించారు.

జి. కృష్ణయ్య, డి. రామయ్య అను కార్మికులకు ఎక్కువ సర్వీసు వున్నదని కావున పీర్దాని వెంటనే పనిలో చేర్చుకోవాలని, డంబోలు సుబ్బరామయ్యకు నష్టపరిహారం కట్టి యివ్వాలని, నష్టపరిహారం కొత్తగా వచ్చిన అర్డినెన్సు ప్రకారం సంవత్సరానికి 15 రోజులు జీతం కట్టి యివ్వాలని లేబర్ ఆఫీసరు చెప్పారు. పనిలోనుండి నిలుపుటకు ముందు 15 రోజుల నోటీసు ఇచ్చామని మేనేజరు చెప్పగా సర్వీసు వున్న కార్మికులను పనినుండి నిలిపేందుకు 15 రోజుల నోటీసు సరిపోదనీ, కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన కొత్త అర్డినెన్సు ప్రకారం ఎన్ని సంవత్సరాలు సర్వీసులో వుంటే అన్ని అర్ధనెలల జీతం కట్టియివ్వాలని ఆఫీసరు తేలియచెప్పారు: మిగతా 14మంది శ్రీ కార్మికుల నిలిపివేతను గురించి ఆలోచించి తెలియచేస్తామని అన్నారు.

కార్మికుల తరపున శ్రీ సి. సి. సుబ్బయ్యగారు, మోహనా ఎక్స్‌పోర్టు కంపెనీ తరపున శ్రీ దండమూడి వీరభద్రరామయ్య నాయుడుగారు హాజరైయ్యారు. (వి. వి)

చౌటుకూరు దేవాలయ ధర్మకర్తృత్వం

కర్నూలు, జనవరి 15

నందికొట్కూరు తాలూకా చౌటుకూరు ఈశ్వర వీరభద్ర ఆలయాలపై ప్రస్తుతం ధర్మకర్తృత్వం నెరపుకున్న వారిని తొలగించి, కొత్తవారిని ఏర్పాటు చేయాలని ఆర్డికమంత్రి శ్రీ తెన్నేటి విశ్వనాథంగారికి ఇటీవల ఒక అర్జీ ఇవ్వబడింది.

కమ్యూనిస్టు కానసభ్యుడు శ్రీ చంద్ర పుల్లారెడ్డిగారి నాయకత్వాన, అర్చకుడు శ్రీ టి. నాగయ్యగారు ఈ అర్జీ ఇచ్చారు. పైన పేర్కొన్న దేవాలయాలలో పూజా పునస్కారాలు బంద అయినవని, వాటిని తిరిగి పునఃప్రారంభం చేస్తూ, తనకే అర్చకత్వం ప్రసాదించాలని ఆయనలో కోరారు.

శ్రీ విశ్వనాథంగారు సమాధానం యిస్తూ, ఆ విషయాలపై పరిశీలిస్తానని జాగ్రత్తగా చేశారు.

వేదమో

జనవరి 21 గురువారం

పలమనేరు (357.1 మీటర్లలో) ఉదయము 6.55 స్వాగతము; 7.0 [illegible] 7.15 మద్రాసు కలె; 7.30 మద్రాసు కలె; 8.0 (ఆం. వా); మధ్యాహ్నం: 12.30 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు, ప్రథమచికిత్స: అగ్నిప్రమాదములు ప్రసంగము; 1.0 యుద్రాసు కలె, 1.30 గీతమంజరి; 1.40 (హిం. వా); 1.

భారత - సోవియట్‌ల మధ్య సన్నిహిత మైత్రి

సంస్కృతీ రాయబారుల రాకపోకలవల్ల వృద్ధికాగలదని బెస్పలోవ్ ఆశాభావం

బొంబాయి, జనవరి 18

బొంబాయి వీధులు తమవట్ల ప్రదర్శించిన అత్యంత స్నేహభావానికి తామెంతో తన్మయులమైనామని నే డిక్కడ సోవియట్ సాంస్కృతిక ప్రతినిధివర్గ నాయకుడు, సోవియట్ సంస్కృతీ వ్యవహారాల ఉపమంత్రి యమ్. నికొలాయ్ బెస్పలోవ్ తెలియ జేశారు.

సోవియట్ సాంస్కృతిక ప్రతినిధి వర్గాన్ని సన్మానించడానికి బొంబాయి మేయర్ డాక్టర్ పరమానంద్ అధ్యక్షత తన ఏర్పడిన కమిటీ ఆధ్వర్యాన జరిగిన సభలో సోవియటు ప్రతినిధివర్గ నాయకుడు తమ కృతజ్ఞతను తెలుపుతూ ఇంకా యిలా అన్నారు:

మీరు చేసిన ఈ ఘనసన్మానం మమ్మల్ను ఎంతో ఉత్తేజపరుస్తోంది. భారతదేశ ప్రజల ఆచారాలు, సంస్కృతిని తెలుసుకోవాలనే ఆకాంక్ష మాలో ఎక్కువైంది. మేము మా స్వదేశానికి తిరిగి వెళ్ళిన తరువాత అక్కడ సోవియట్ ప్రజలకు మీ మహోన్నత సంస్కృతిని గురించీ, శాంతిపట్ల మీ గాఢాభిమానాన్ని గురించి వివరంగా తెలియజేయగలం.

ఆయనింకా ఇలా చెప్పారు:

భారతదేశానికి వచ్చిన సోవియట్ ప్రతినిధివర్గ సభ్యులు భారతదేశ ప్రజలను గురించి తెలుసుకోనేందుకు చిత్తశుద్ధితో ప్రయత్నిస్తారు. మిమ్మల్ను గురించి మీదేశాన్ని గురించీ మాదేశ ప్రజలు తెలుసుకోవాలని ఎంతగానో తహతహలాడుతున్నారు. సోవియట్ ప్రజలు ఎల్లప్పుడూ శాంతిని ప్రేమిస్తారు. ప్రపంచమంతటా శాంతి నందేశాన్ని వ్యాపింపజేయాలనే మా అభిలాష. సోవియట్ రష్యా ప్రపంచములోని అన్ని దేశాలతో స్నేహపూర్వకంగానూ, శాంతియుతంగానూ ఉండాలని సదా కాంక్షించుకుంది. శాంతిస్నేహ వాతావరణం, నిర్మాణ కృషిని సాగించాలన్న దీక్ష మాకెక్కడ కనబడుతోంది.

ప్రఖ్యాత భారత కాన్వ్రపత్తులు, కళాకారులు, తదితరులు ఇటీవల సోవియట్ రష్యాను సందర్శించారు. ఇక ముందుకూడా మీదేశ ప్రతినిధులు మా దేశం వచ్చి మా ప్రజలను గురించి తెలుసుకోవాలని అభ్యర్థించుతున్నాం. మీకు మా ప్రజల ఘనమైన స్వాగతం యిస్తగలము.

అంతకుముందు బొంబాయి మేయర్ మాట్లాడుతూ ఇండియాకు సోవియట్ సాంస్కృతిక ప్రతినిధివర్గం రాకవలన ఉభయదేశాలమధ్య సద్భావం ఇనోధికంగా వృద్ధి చెందగలదనే ఆశాభావాన్ని వ్యక్తపరచారు. శాంతి కంటే మానవజాతికి మరి కావలసింది లేదన్నారు.

భారతదేశంలోని సోవియట్ రాయబారి మెన్షికోవ్ మాట్లాడుతూ సాంస్కృతి ప్రతినిధివర్గాలు ఒక దేశాన్నుండి మరొకదేశం తరచు సందర్శించడం వలన ఉభయదేశాల మధ్య స్నేహభావం పెంపొందగల దన్నారు. సోవియట్ కళాకారులకు బొంబాయిలో జరిగిన అఖండ సన్మానానికి తమ కృతజ్ఞతను వెలిబుచ్చారు.

మరొక ఇద్దరు ప్రతినిధుల రాక

బొంబాయి, జనవరి 18

సోవియట్ సాంస్కృతిక ప్రతినిధి వర్గంలో మరొక ఇద్దరు సభ్యులు నేడు ఇక్కడకు చేరుకొన్నారు. అందులో ఒకరు సోవియటు కళా పరిషత్తు అధ్యక్షులు ఎమ్ ఏ.ఎమ్. జరనీమోవ్. మరొకరు యమ్. ఫినోజెనోవ్, ఉభయులూ చిత్రకారులే. నిన్న వచ్చినవారు 29 మంది.

పంచవర్షప్రణాళిక సాధించిన విజయాలు

ప్రణాళిక సంఘ సమీక్ష

న్యూఢిల్లీ, జనవరి 18

పంచవర్ష ప్రణాళికలోని తక్షణ లక్ష్యాలు చాలవరకు సాధించబడినట్లు నేడు ప్రకటించబడిన ప్రణాళికాసంఘ సమీక్షలో పేర్కొన్నారు.

వ్యవసాయక, పారిశ్రామిక ఉభయ రంగాల్లో ఉత్పత్తి పెరిగిందనీ, ధరలు స్థిరీకరించ బడినాయనీ, ఒక స్థిరమైన ఆర్థిక విధానం మనకేర్పడినదనీ ఈ ప్రణాళిక వలన చేకూరిందనీ ఆ సమీక్షలో వివరించారు. ఆహార ధాన్యాల ఉత్పత్తి 1952 - 53 లో 1950 - 51 కంటె 44 లక్షల టన్నులు అధికమైనదని తెలిపారు. అలాగే నూలు, బట్ట ఉత్పత్తిలో పెరుగుదల చూపబడింది.

పారిశ్రామిక రంగంలో ఇండియాలో ఉక్కుకర్మాగార స్థాపనకు జర్మనీ కంపెనీతో చేసుకొన్న ఒడంబడికను ప్రస్తావించబడింది. తాతా ఇనుము ఉక్కు కంపెనీ, మైసూర్ ఇనుము, ఉక్కుకంపెనీ అభివృద్ధి సమితులలో పేర్కొనబడింది. రైల్వే ఇంజన్లను తయారుచేసేందుకు నిర్మించబడిన చిత్తరంజన్‌లో లోకోమోటివ్ కర్మాగార అభివృద్ధి, విశాఖపట్నం నౌకా నిర్మాణ సంస్థ అభివృద్ధిని గురించి తెలియజేశారు.

మొత్తంమీద ప్రణాళిక అనుకూల ఫలితంగా ప్రజలజీవన ప్రమాణం వృద్ధి పొందినదని చెప్పబడింది.

గంగా సంగమంలో పడవ ప్రమాదం

నలుగురి మరణం; ఏడుగురు కనబడ్డం లేదు

ఝాంఝపూర్, జనవరి 18

ఝాంఝపూర్ వద్ద జోగ్ పడవ ప్రమాదం జరిగింది. దీనిలో నలుగురు చనిపోయారు. ఏడుగురు కనబడ్డం లేదు.

నేడుదయం 19 మంది జనంతో ఒక పడవ Xంగానదిలో ప్రయాణం చేస్తూండగా Xంగా యమునా సంగమ స్థలంవద్ద, ప్రవాహ వేగంలో చిక్కుకొని బలం తప్పివెళ్లి దక్షిణపు వొడ్డున వున్న ఒక పెద్ద పడవకు కొట్టుకొని బోర్లపడింది. ప్రయాణికులంతా మునిగిపోయారు. వీరంతా తూర్పు పంజాబులోని అమృతసర్ జిల్లానుంచి వచ్చారని తెలుస్తోంది.

పడవలోని వారిలో ఒకరు ఈదికట్టున చేయికొన్నారు ఆరుగురిని పడవలు వెళ్ళి రక్షించాయి. ఇంత వరకు నలుగురి శవాలు దొరికాయి. ఇద్దరు పెద్దవాళ్ళు, నలుగురు చిన్నవాళ్ళు, ఒక ఏడాది బిడ్డ కనబడ్డంలేదు. మునిగిపోయిన పడవ ప్రమాద స్థలానికి 2 ఫర్లాంగుల దిగువ దొరికింది.

12 లేల రూపాయల కరెన్సీనోట్లను దొంగిలించారన్న ఆరోపణపై మద్రాస్ పోలీసులు ఈనెల 18 వ తేదీన ఒక స్త్రీతోసహా ముగ్గురిని అరెస్టుచేశారు.

రాజమండ్రి లాంచి కార్మికుల విజయం

యజమానులు కోర్కెలను మన్నించడంతో జయప్రదంగా సమ్మె ముగింపు

రాజమండ్రి జనవరి 18

రాజమండ్రి లాంచి యజమానులు కార్మికసంఘంతో చేసుకున్న ఒడంబడికను ఉల్లంఘించుటవలన లాంచీలని వారందరు నిన్న సమ్మెచేశారు. అందుచేత రాజమండ్రి నుండి బూబ్బర్లంకకు, రాజమండ్రి నుండి కొవ్వూరుకు తిరిగే లాంచీలన్నీకూడా ఆగిపోయాయి.

యజమానుల ఆధిపత్యం క్రింద 80 లాంచీలున్నాయి. అందులో 16 లాంచీలను మాత్రమే యజమానులు ప్రస్తుతం తిప్పుతున్నారు. వీటిపై వచ్చిన లాభాలను యజమానులు పంచుకొనుటేకాక మిగిలిన 14 లాంచీలపైనున్న పనివారికి కూడ జీతాలు ఇవ్వాలనిఇటీవలే కార్మిక సంఘానికి యజమానుల సంఘానికి మధ్య ఒడంబడిక జరిగింది.

కాని యజమానుల సంఘం వారు జీతాలను నేరుగా కార్మికులకు గాక లాంచీ యజమానుల చేతికివ్వడం వారు కార్మికులకు ఎగ్గేటుటంజరుగుతున్నది. ఒడంబడికను ఈ విధంగా యజమానులు ఉల్లంఘించారు.

అంతేగాక జనవరి 1 వ తేదీ నుండి మరో 6 లాంచీలను నిలుపు చేశారు. వాటిపై పనిచేసే కార్మికులకు కూడా జీతాలు యివ్వ నిరాకరించారు.

అందువల్ల కార్మికులందరు నిరసనగా పనులు మానివేశారు.

కార్మికులు విపరీతమైన కష్టంలో నిలబడుటవల్లనూ, అధికారులు కలుగజేసుకొనుటవల్లనూ చివరకు లాంచీ యజమానులు దిగిరాక తప్పలేదు. యజమానుల సంఘాధ్యక్షుడు కోడూరు కృష్ణారావుగారు, లోగడనుండీ నిలిపివేయబడిన 14 లాంచీలవనికాకి జీతాలు యివ్వడానికి ఒడంబడ్డారు. జనవరి 1 నుండి నిలిపివేసిన లాంచీలపై పనిచేసే కార్మికుల జీతాలు నియమం న్యాయంగా పరిష్కరించబడేటట్టు తమ కమిటీతో సంప్రదించి తెలియజేస్తామని హామీ యిచ్చారు.

లాంచీ కార్మికులు ఈ విజయం సాధించిన మీదట 2 గంటలకు తమ తమ పనుల్లోకి వెళ్లిపోయారు. (వి. వి.)

ఇండియాతో సింహళదేశ సన్నిహిత సంబంధం

అతి ప్రాచీనమైనదని నెహ్రూ అభిభాషణ

న్యూఢిల్లీ, జనవరి 18

రెండు నేల ఏండ్ల క్రితం అశోక చక్రవర్తి వివిధ దేశాలకు పంపిన బుద్ధుని సందేశాన్ని అర్థంచేసికొని హర్షించి ఆచరించడం నేటి ప్రపంచంలో చాలా అవసరమని భారత ప్రధాని నెహ్రూ సింహళ ప్రధానికి నేటిరాత్రి విందు చేసిన సందర్భంలో అన్నారు.

రాష్ట్రపతి భవనంలో జరిగిన ఈ విందుకు సింహళ మంత్రివర్గసభ్యులు సర్ అలిజర్ గుణతిలకే, సర్ కాత్యయ్య వైద్యనాథన్, యం. డి. బండా, శ్రీమతి విజయలక్ష్మి పండిట్, శ్రీమతి ఇందిరా గాంధీ, కామన్వెల్త్ దేశాల విదేశాల రాయబారులు, కేంద్ర ప్రభుత్వ మంత్రులు ఇతర ఉన్నతోద్యోగులు హాజరయ్యారు.

సింహళ - భారత దేశాలు అనేక శతాబ్దాలుగా భాష, సంస్కృతి, మతం, ఇంకా అర్థికాది తదితర విషయాలలో సత్సంబంధాలు కల్గియున్నాయనీ ఇవి ఇపుడు మరింత పెంపొందగలవనీ నెహ్రూ ఆశాభావాన్ని వెలిబుచ్చారు. ఆసియాలో నూతన జాగృతి కలుత్తిందనీ, అర్థ నైతికాన్నిని కోలుకొంటున్నదనీ అందుచే పూర్వపు ఆస్నేహ బంధాలు మరింత దృఢతరం కాగలవని తాను భావించుతున్నానని శ్రీ నెహ్రూ అన్నారు.

ఆసియా జాగృతి ఇతర దేశాలతో స్నేహానికి విరుద్ధం కాదనీ, అది ఆసియా ప్రజలందరినీ మరింత సన్నిహితంగా తీసుకువస్తుందనీ నెహ్రూ అన్నారు. గతంలోవలెనే ముందుకూడా భారత సింహళ దేశాలు పరస్పరం సహాయం చేసుకోవాలని నెహ్రూ అన్నారు.

భారత సింహళ ఒడంబడిక, సింహళంలోని భారతీయుల పౌరసత్వ సమస్య క్రమంగా పరిష్కరించక పోయినా ఇది అందుకు నాంది కాగలదని నెహ్రూ అన్నారు.

సింహళ ప్రధాని జవాబు చెబుతూ బెంగాల్ సుండి విజయ మహారాజు 2500 ఏండ్ల క్రితం సింహళంలో సింహళ జాతిని స్థాపించాడనీ, ఆనాటి నుండి సింహళ ప్రజలు భారత దేశాన్ని భారత సంస్కృతిని తమదిగానే ఎంచుతున్నారనీ అన్నాడు. భారతదేశ ప్రజలను సింహళంలోకి తరలి రాకుండా ఆపుదేయవలసి వచ్చినందుకు అందుకు కారణం సింహళం చిన్న దేశం; దాని జనాభా పెరిగిపోతుంది అని సింహళ ప్రధాని అన్నాడు.

ఐ. రా. స. సభ్యత్వం

చైనాకు అర్హత లేదనీ, దక్షిణ కొరియా అర్హురాలనీ డలెస్ వాదన

వాషింగ్టన్, జనవరి 18

ఐ. రా. స. ప్రణాళికలో తగు మార్పులు తీసుకు రావడం గురించి అమెరికా శాసనసభ 'విశేషవ్యవహారాల ఉపసంఘం' ఆలోచనలు ప్రారంభించింది. ఈ సందర్భంలో ఐ. రా. స. లో చైనా ప్రాతినిధ్య సమస్యను గురించి ప్రస్తావిస్తూ అమెరికా విదేశాంగమంత్రి డలెస్, "సామాన్య మర్యాదలనుకూడా పాటించని ఏప్రభుత్వానికీ ఐ. రా. స. లో సభ్యత్వం ఉండకూడదనే నేనన్నాను.

ఐ. రా. స. ఆశయాలు నెరవేరక పోవడానికి, సభ్యుల 'అతిసమ్మతమూ' 'సోవియటు సహాయ నిరాకరణ' లేనట ముఖ్యకారణం.

ఐ. రా. స. "కలహ విధానాన్ని శ్వపరిపాలక వ్యవస్థగా మార్చేసి" ఘనవిజయాన్ని సాధించిందని డలెస్ వర్ణించాడు.

ఐ.రా.స. ఇంకా ఘనతర విజయాలు సాధించలేక పోయినందుకు ఏకగ్రీవాంగీకార మూత్రం (వీటో) కారణమున్నాడు. సోవియటు ఈ మూత్రాన్ని ప్రయోగించి దక్షిణకొరియా కాంబోడియా, లావోస్, వియత్నాం మొదలైన దేశాల ప్రభుత్వాలకు ఐ. రా. స. లో సభ్యత్వం లేకుండా అన్యాయం చేస్తున్నదన్నాడు.

"అలా అని, ప్రపంచంలోని దేశాల ప్రస్తుత ప్రభుత్వాలన్నింటికీ సభ్యత్వం ఇవ్వాలని కాదు. సామాన్య మర్యాదలను కూడా పాటించని ప్రభుత్వాలు కొన్ని ఉన్నాయి. అలాంటి వాటికి సభ్యత్వం తగదు. అందుకు ఉదాహరణ చైనా ప్రభుత్వం," అని అన్నాడు.

ప్రభుత్వోద్యోగుల గుడ్డి దర్బారు!

వరద బాధితులకిచ్చిన విరాళం ఇంకా అందించబడలేదట!!

విశాఖపట్నం, జనవరి 18

ఆంధ్ర మెడికల్ కాలేజీ విద్యార్థి యూనియన్ వారు గోదావరి వరదవార్త వినగానే రు. 300/- ల నిధి వసూలుచేసి యూనియన్ అధ్యక్షులు డాక్టర్ ఆనంతాచారి గారికిచ్చి రాజమండ్రికి పంపుటకే పంపాలని కోరారు. డైరెక్టర్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ అనుమతి పొందాలని, అంతవరకునిధి శంపకులేదని డాక్టర్‌గారు అడ్డంకి తెచ్చారు. పోతే, ఇంతకవరకు అనుమతిరానూ లేదు! వరదబీభత్సంపోయి ఆరునెలలైనా, ఆనిధి రాజమండ్రికి అందించబడనూలేదు!! కరువుబాధితులు కాదుకోవాలని మెడికల్ కాలేజీ విద్యార్థులు పడిన ఆతురత సెరవేరనూలేదు!!! గుడ్డి దర్బారు అంటె ఇంతకంటె వేరే ఏమిటి?

[వి. వి.]

గుంతకల్లు రైలు ప్రమాదం వివరాలు

నలుగురి మరణం ఇద్దరికి గాయాలు

గుంతకల్లు, జనవరి 18

రాత్రి బళ్ళారి - హుబ్లీ లైన్‌లో జరిగిన రైలుప్రమాదం వివరాలను గూర్చి నేడు అధికారులు ప్రకటిస్తూ, దానిలో నలుగురు రైల్వే వుద్యోగుల మరణించారనీ, మరి రుద్దడం తీవ్రంగా గాయపడి హాస్పిటలుకు చేర్చబడ్డారనీ తెలుపుతున్నారు.

రాత్రి గం. 1.45 నిముషాలకేళ ఈ ప్రమాదం జరిగింది. ఆ సమయంలో ఆ గుడ్సులండి బంటరహళ్ళి, బయిదన హళ్ళి స్టేషన్ల మధ్య నడుస్తూంది. బండి 318 సంబంధ బ్రిడ్జిపమీతంలోకి వచ్చినప్పుడు కప్లింగు లూడిపోయి రెండుగా విడిపోయింది. విడిపోయిన రెండు భాగాలూ గుద్దుకొన్నాయి. ఫలితంగా బ్రేక్‌వాను, రెస్టువాను క్రిందనున్న ఏ ట్లూ పడిపోయాయి. ఆ సమయంలో రెస్టువాన్‌లో ప్రయాణం చేస్తున్న ఒక డ్రైవరు, ఒక ఫైర్మెన్, ఒక బ్రేక్స్‌మను, ఆ సమయంలో ఆ బండిలో వున్న ఒక సెక్షన్ కంట్రోలరు మరణించారు. గార్డుకు, మరొక ఫైర్మెనుకు గాయాలు తగిలి హాస్పటలుకు చేర్చబడ్డారు.

ఈ ప్రమాదం ఫలితంగా 900 Xతాల మేర రైలుమార్గం చెడింది. బ్రిడ్జిపై నున్న కప్లింగ్‌పర్లు పూర్తిగా చెడ్డాయి. మైసూరు - హుబ్లీ, హుబ్లీ - బెజవాడ బండ్లలోని ప్రయాణీకులను అటు యిటు దాటించి బండ్లు నడిపారు.

రాత్రికి పాటు సరిచేయ బడుగాదని వూహిస్తున్నారు.

వియత్నాంలో ఫ్రెంచి యుద్ధ నావలపై దెబ్బ

సైగాన్, జనవరి 18

ఇటీవల ఉత్తర వియత్నాంలో ఎర్రనది ముఖద్వారం వద్ద ఫ్రెంచి వారివి అయిదు చిన్న యుద్ధ నావలను, నాలుగు మోటారు లాంచీలను ప్రభుత్వసైన్య దళాలు మంచి చేయడమో, తగులబెట్టడమో చేశాయని వియత్‌మిన్ రేడియో నేడు తెలిపింది. జనవరి 15 న జరిగిన ఒక ఘటనలో ఫ్రెంచి యుద్ధ నావల్లోని సిబ్బంది అతా చనిపోయారన్నది.

లావోస్‌లో ప్రజాసేనలపై ఎదురు దాడికి తాము సిద్ధమవుతున్నామని ఫ్రెంచివారు అంటున్నారు.

మందార్శ్ హోటల్ ఎయిర్‌కండిషన్డ్ కాకినాడ

దుర్గావిలాస్ మిలటరీ బోజనహోటల్ గవర్నరుపేట సెంటర్ విజయవాడ-2

20—1—54

శేష్ మహల్ లైలా మజ్ను నూతన్, మమ్మోరపూర్, ఓంప్రకాశ్. మూడు ఆటలు

శ్రీలక్ష్మీటాకీస్ సారథి చిత్రం అంతా మనవాళ్లే యస్ వి. రంగారావు, సి ఎస్. ఆర్. నరసింహారావు, కృష్ణకుమారి, జమున మూడు ఆటలు

శ్రీమారుతి సినిమా ప్రేమ లేఖలు (తెలుగు) సర్దిన్, రాజపూర్ 4 వ వారం మూడు ఆటలు

శ్రీ కీలామహల్ షహెన్‌షా (పంచరంగుల చిత్రం) కామినీకాళీ, రంజన్, ఆగా ప్రతిరోజూ 3 ఆటలు

శ్రీదుర్గాకళామందిరం చంద్రహారం రామారావు, సావిత్రి, శ్రీరంజని, 3 వ వారం మూడు ఆటలు

శ్రీ ఈశ్వరమహల్ పేదరైతు అంజలి, రేలంగి, కన్నాంబ, శ్రీరామమూర్తి రెండు ఆటలు

బజారు ధరలు

విజయవాడ, జనవరి 19

(మధ్యాహ్నం గం. 1-0)

బంగారం ధరలు

	రు.	అ.	పై.
తులము : పాట్లా	84	12	0
మాసా	84	0	0
వరహము	57	4	0
కేజీ : 100 తులములు	156	0	0
1 తులము	1	9	6

ధాన్యం ధరలు

	పాత		కొత్త	
24 సెంబరు	రు. 28	8	0	28 12 0
వంకసన్నాలు	27	8	0	22 8 0
12 సెంబరు	25	8	0	21 0 0
అమ్మకాలు	25	0	0	20 8 0
తమలు	25	0	0	20 6 0
కొణామణి	24	8	0	20 4 0

బియ్యం ధరలు

	పాత	
24 సెంబరు	66	0 0
వంక సన్నాలు	62	0 0
12 సెంబరు	56	0 0
అమ్మకాలు	55	0 0
తమలు	55	0 0
కొణామణి	54	8 0

అపరాలు

జనుములు		33	0 0
మినుములు 240 పౌ॥		52	0 0
కందులు ,,		28	12 0
నల్ల పెసలు (మాగాణి)		37	0 0
పచ్చపెసలు 280 పౌ॥		37	0 0
,, (మెట్టవి)		38	0 0
శెనగలు (వంజాబు)		48	0 0
ధనియాలు 90 పౌనులు		26	0 0
ఉలవలు	30/-	31	0 0
ఆముదాలు	41/-	42	0 0
వంచదార (ఉయ్యూరు)		92	0 0
,, (విజేత)		87	8 0
బెల్లం మణుకు	5-8-0	5	12 0
మిర్చి మణుకు	25/-	30	0 0
తేరుసెనగ పప్పు	177 పౌ॥	59	0 0
,, నూనె మణుకు		15	14 0
,, కేజీ 160 పౌ॥		15	4 0
,, వడ్డిపిండి 160 పౌ॥		16	8 0
కొబ్బరికాయలు 1000	174	176	0 0
కొబ్బరినూనె డబ్బా		35	0 0

మునిసిపల్ కౌన్సిల్లో స్త్రీల పాత్ర

మరింత ఎక్కువగా ఉండాలని శ్రీమతి దుర్గాబాయి సూచన

మధుర, జనవరి 18

మనదేశంలోని మునిసిపల్ కౌన్సిల్‌లలో స్త్రీలు ఎక్కువగుండి సభ్యులుగా ఉండటం అవసరమని ప్రణాళికా సంఘ సభ్యురాలు శ్రీమతి దుర్గాబాయి నేడిక్కడ మాట్లాడుతూ అన్నారు.

ఈవేళ మధ్యాహ్నం మధురకు విచ్చేసిన శ్రీమతి దుర్గాబాయి ఇక్కడ ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ ఈ సూచన చేశారు.

ఆమె మునిసిపాలిటీలను ఇద్దరిలో పోల్చారు. మన గృహాలు ఎలా స్త్రీల చేతుల్లో సవ్యంగా నిర్వహించ బడుతున్నాయో అదే విధంగా మునిసిపాలిటీలు కూడా స్త్రీలు ఎక్కువగా సభ్యులున్న పక్షంలో చక్కగా నిర్వహించబడగలవనే అభిప్రాయాన్ని ఆమె వ్యక్తపరచారు. మన దేశంలోని స్త్రీలకు అపారమైన శక్తులున్నాయనీ, మన దేశ సౌభాగ్యానికి వారి సేవను ఎంతగానో వినియోగించుకోవలసిన అవసరం ఉన్నదన్నారు.

ఆతరువాత శ్రీమతి దుర్గాబాయి పంచవర్ష ప్రణాళిక క్రింద జరిగిన అభివృద్ధిని వివరించారు.

కాశ్మీర్ రాజ్యాంగసభ

ఫిబ్రవరి 3 వ తేదీన జమ్మూలో సమావేశం

జమ్మూ, జనవరి 18

కాశ్మీర్ రాజ్యాంగ సభాధ్యక్షులు శ్రీ జి. యమ్ రాజ్యాంగ సభను జమ్మూలో ఫిబ్రవరి 3 వ తేదీన సమావేశ పరచనున్నట్లు నేడు ప్రకటించబడింది.

ఈలోపున ప్రాథమిక సూత్రాలపై నిర్ణయించబడిన ఉపసంఘం, ప్రధాన అంశాలపై నిర్ణయించబడిన సలహా సంఘం తుది చర్చలను కొనసాగిస్తాయి.

మద్రాసుకు టెన్‌సింగ్ రాక

మద్రాసు, జనవరి 18

ఎవరెస్టు విజేత షెర్పా టెన్‌సింగ్ రేపు కలకత్తానుండి మద్రాసు చేరుకుంటారు. మద్రాసులో ఉన్నప్పుడు ఆయన పార్కుస్టేడియం, ప్రదర్శనశాలను దర్శించుతారు.

సోమవారంనాడు విదేశాంగ మంత్రుల సభకు సన్నాహాలు

బెర్లిన్, జనవరి 18

ఈనెల 25 వ తేదీన బెర్లిన్‌లో ప్రారంభంకానున్న నాలుగు అగ్రరాజ్యాల విదేశాంగ మంత్రుల సమావేశానికి తుది సన్నాహాలను జరిపేందుకు నియమించబడిన నిపుణులు నేడు తమ సమాలోచనలు ప్రారంభించారు.

బెర్లిన్‌లోని నాలుగు రాజ్యాల కమిషనర్లు ఇటీవల సమావేశమై, విదేశాంగ మంత్రుల సభకు ఒక వారం పట్టుకు బెర్లిన్‌లోనూ, మరొక వారం తూర్పు బెర్లిన్‌లో జరపాలని నిశ్చయించిన తరువాత ఈ నిపుణులను నియమించారు.

ఈ నిపుణులు ఎవరెవరో, వారి కార్యక్రమం మేమిటో వెల్లడి కాలేదు.

గఫార్‌ఖాన్‌కు అభినందనలు

కళ్యాణి కాంగ్రెసులో అధికార తీర్మానం సంభవం

కళ్యాణి, జనవరి 18

ఇటీవలనే డిటెన్షన్‌నుండి విడుదలైన సరిహద్దుగాంధీ ఖాన్ అబ్దుల్ గఫార్‌ఖాన్‌ను అభినందిస్తూ కళ్యాణి లో జరుగబోతున్న కాంగ్రెసు మహాసభ అధికారరీత్యా ఒక తీర్మానం ప్రతిపాదించబడగలదంటూ కాంగ్రెసు, అగ్రనాయకత్వానికి చెందిన ఒకరు ఇక్కడ తెలియజేశారు.

ఇంతవరకుందు జరిగిన జాదాపు కాంగ్రెసు మహాసభ లన్నింటిలోనూ గఫార్‌ఖాన్ డిటెన్షన్‌పట్ల తమవిచారాన్ని తెలుపుతూ తీర్మానాలను చేస్తూ వచ్చారు.

ప్రతినిధులలో చాలమంది అనేక సమస్యలపై అనధికార తీర్మానాలను పంపించారు. అందులో పాకిస్తాన్‌కు అమెరికా సైనిక సహాయం, భాషా రాష్ట్రాలు, నిరుద్యోగసమస్య, విదేశాల్లోని భారతీయులసమస్య మొదలగునవన్నీ ఉన్నాయి.

అధికార తీర్మానాల్లోని అంశాలన్నీ ఇంకా తెలియడంలేదు. అధికార తీర్మానాలను రూపొందించడంలో కాంగ్రెసు అధ్యక్షుడైన నెహ్రూతో పాటు డాక్టర్ బి. సి. రాయ్, పండిట్ గోవిందవల్లభపంత్, మొరార్జీదేశాయి గార్లు ప్రముఖపాత్ర నిర్వహించగలరని కాంగ్రెసు వర్గాల్లో అనుకొంటున్నారు.

సింహళంలో భారతీయ సమస్య

ప్రధానులఒడంబడికఫలితంగా పరిష్కారం కావచ్చునని సింహళ ప్రధాని ఆశాభావం

న్యూఢిల్లీ, జనవరి 19

ఉభయ దేశాల ప్రధాన మంత్రులు మధ్యజరిగిన ఒడంబడిక సింహళంలో నివాసమేర్పరచుకొన్న భారతీయుల సమస్య పరిష్కరించేందుకు ఎంతగానో దోహదకరమవుతుందని నేడు సింహళ ప్రధాని సర్ జాన్ కోటెలువాలా ఇక్కడ అన్నారు.

సింహళ ప్రధాని నేడు స్వదేశానికి తిరిగి వెడుతూ విమానాశ్రయంలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ఇంకా యిలా అన్నారు:

ఈ ఒడంబడిక శాంతి సంతృప్తి కరంగా లేని పక్షంలో నేనూ పత్రంపై సంతకాన్ని పెట్టి ఉండేవాడిని కాను. సింహళంలోని భారతీయులను కూడా ఇది తప్పక తృప్తి పరచగలదని ఆశించుతున్నా.

ఈఒడంబడిక ఫలితంగా ఉభయ దేశాలమధ్య రాజకీయ సౌకర్యాలు వృద్ధి పొందగలవనే ఆశాభావాన్ని కోటెలువాలా వెలిబుచ్చాడు.

ఆగ్నేయాసియా ప్రధానుల సమావేశం ఏప్రిల్ ఆఖరివారంలో జరుగు వచ్చునని ఆయన తెలిపారు.

ఇటలీ కొత్త ప్రధాని

ప్రొఫెసర్ ఫాన్‌ఫాని

రోమ్, జనవరి 18

ప్రొఫెసర్ అమింటోరి ఫన్‌ఫాని ఈవేళ కొత్త ఇటలీ మంత్రివర్గాన్ని ఏర్పరిచారు. అభివృద్ధి రోధక క్రిస్టియన్ డెమొక్రాటిక్ పార్టీలోని అతివాద వర్గానికి ఇతను నాయకుడు.

పెనుకటి ప్రధాని స్వి సెప్పెల్లా. ఆపార్టీలోని మితవాదవర్గ నాయకుడు.

తుంగభద్ర ప్రాజెక్టు రైతులకు సహాయం

ప్రభుత్వ శాఖల అధికారుల సమావేశం

కర్నూలు, జనవరి 19

తుంగభద్ర ప్రాజెక్టు క్రింద సాగు కావలసిన ఆయకట్టు భూములన్నింటినీ సాగులోకి తెచ్చేటందుకై రైతులకు ఏ విధమయిన సహాయం ఇవ్వవలసి వుంటుందో ఆలోచించేటందుకై జనవరి 23వ తేదీన ఆదోనిలో వివిధ ప్రభుత్వశాఖల అధికారులు సమావేశం అవుతారు.

రెవిన్యూబోర్డు సభ్యుడు శ్రీ కె. ఎమ్. ఉస్మాన్ ఖాన్ ఈ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు. దీనికి రాయలసీమ అభివృద్ధి సంఘాధ్యక్షులు, ఇరిగేషన్ చీఫ్ ఇంజనీరు, సహకార సంఘాల రిజిస్ట్రారు మొదలు హాజరవుతారని తెలుస్తుంది.

చిట్ టెండర్ నోటీసు

సీట్లు టెండర్లు యీ క్రింది వ్రాసిన పనులకు వాటి ఎదురుగా చూపిన తేదీలలోగా యీ క్రింది నంతకం చేసినవారికి చేయబడ్డట్లు కోరబడుచున్నవి. ప్రతి పనికి ఎదురుగా ప్రత్యేకించి చూపిన మొత్తమును చెల్లించి కర్నూలు పి. డబ్ల్యు. డి. స్పెషల్ డివిజన్ ఎగ్జిక్యూటీవు ఆఫీసుగారి ఆఫీసులో ఎదురుగా చూపిన శాఖలలో టెండరు కాగితముల సెట్టులు పొందవచ్చును.

1. చీఫ్ ఇంజనీర్ల ఆఫీసు భవనములు
(ఎ) టెండర్లు చేరవలసిన తేదీ 8-2-1954
(బి) టెండర్లు యిచ్చుట 27-1-1954 ఆ పైన ఆఫీసు పనిచేయు గంటలలో
(సి) డిపాజిట్టు ధనం రు. 3750/-
(డి) టెండరు టెండర్ ఫారం రు. 15/- (అమ్మకం పన్నుతోసహా) వాపసు యివ్వబడదు.

2. అసెంబ్లీ హాలు
(ఎ) టెండర్లు చేరవలసిన తేదీ 8-2-1954
(బి) టెండర్లు ఇచ్చు తేదీ 27-1-1954, ఆపైన ఆఫీసు పనిచేయు గంటలలో
(సి) డిపాజిటు ధనం రు. 2500/-
(డి) టెండరు టెండర్ ఫారం రు. 15/- (అమ్మకం పన్నుతోసహా) వాపసు యివ్వబడదు.

3. స్టేట్ అతిథుల భవనం
(ఎ) టెండర్లు చేరవలసిన తేదీ 15-2-1954
(బి) టెండర్లు యిచ్చుతేదీ 5-2-1954, ఆపైన
(సి) డిపాజిటు ధనం రు. 2500/-
(డి) టెండర్ టెండర్ ఫారం రు. 10/- (అమ్మకం పన్నుతోసహా) వాపసు యివ్వబడదు.

4. మూడు బ్లాకులుగా సెక్రటరీయేట్ భవనాలు
(ఎ) టెండరు చేరవలసిన తేదీ 15-2-54
(బి) టెండర్లు యిచ్చుతేదీ 5-2-54, ఆపైన
(సి) డిపాజిట్ ధనం రు. 2500/- బ్లాకు 1 కి
(డి) టెండర్ టెండర్ ఫారం రు. 10/- (అమ్మకం పన్నుతో సహా) ప్రతి బ్లాకు సెట్టు 1కి- వాపసు యివ్వబడదు.

5. రాజభవనముయొక్క, ఆహ్వానమందిరం, అతిథులభవనములకు
(ఎ) టెండర్లు చేరవలసిన తేదీ 15-2-1954
(బి) టెండర్లు ఇచ్చుతేదీ 5-2-1954, ఆపైన
(సి) డిపాజిట్ ధనం రు. 2500/-
(డి) టెండర్ టెండర్ ఫారం రు. 15/- (అమ్మకం పన్నుతోసహా) వాపసు యివ్వబడదు.

కర్నూలు 16-1-1954 } జె. వి. రోయిల్ పి ఇంజనీరు ఎగ్జిక్యూటీవు ఇంజనీరు పి.డ